ఆర్ అండ్ ఆర్ 11 శాతమే

- నాలుగు మాసాల్లో ప్రోగ్రెస్ నిల్
- పోలవరంపై కేంద్రం తాజా సమాచారం

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 325 | విజయవాడ, సోమవారం 26 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Monday 26 June 2023 | Rs

సున్నంవారిగూడెంలో సున్నం రాజయ్య స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, ఐ.వెంకటేశ్వరరావు, కె.ప్రభాకర్‌రెడ్డి, మంతెన సీతారాం, రాజయ్య సతీమణి సున్నం చుక్కమ్మ తదితరులు

లోపలి పేజీలో..

ఓండా స్టేషన్‌కు సమీపంలో మెయింటెనెన్స్ రైలును ఢీ కొట్టి వ్యాగన్ పైకెక్కిన గూడ్స్ రైలు

రెండు రైళ్లు ఢీ

- పట్టాలు తప్పిన 12 వ్యాగన్లు
- పశ్చిమబెంగాల్‌లో ప్రమాదం

బంకురా : పశ్చిమబెంగాల్‌లోని బంకురా జిల్లాలో ఆదివారం రైలు ప్రమాదం చోటుచేసుకుంది. అడ్రా డివిజన్ పరిధిలోని ఓండా స్టేషన్‌కు సమీపంలో మెయింటెనెన్స్ రైలును గూడ్స్ రైలు ఢీకొంది. ఈ ఘటనతో 12కు పైగా వ్యాగన్లు పట్టాలు తప్పాయి. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు ఇంజిన్.. మరో రైలు వ్యాగన్ పైకి చేరింది. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైల్వే సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఓ రైలు డ్రైవర్ స్వల్ప గాయాల పాలయ్యాడు.

తెల్లవారుజామున 4.05 గంటల సమయంలో ఓండా స్టేషన్ వద్ద రైల్వే మెయింటెనెన్స్ రైలు (బిఆర్ఎన్) షంటింగ్ పని జరుగుతోంది. ఆ సమయంలో గూడ్స్ రైలుకు రెడ్ సిగ్నల్ పడిందని, కానీ ఆగకుండా ముందుకు వెళ్లిపోయిందని సమాచారం. ఆ తర్వాత బిఆర్ఎన్ మెయింటెనెన్స్ రైలును ఢీకొంది. ఉదయం 7 గంటల సమయానికి అప్ మెయిల్, అప్ లూప్ లైన్లను అధికారులు పునరుద్ధరించారు. ఈ విషయాన్ని ఆగ్నేయ రైల్వే సిపిఆర్ఒ వెల్లడించారు.

ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు మాట్లాడుతూ.. రెండు రైళ్లలో ఎటువంటి లోడూ లేదని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ ఘటన చోటుచేసుకున్న అడ్రా డివిజన్.. పశ్చిమబెంగాల్‌లో నాలుగు జిల్లాలైన వెస్ట్ మిడ్నాపుర్, బంకురా, పురులియా, బృందావన్‌లో రైళ్ల రాకపోకలకు కీలకమైంది. ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్, బొకారో, సింగభూమ్‌పై కూడా కొంత ప్రభావం పడుతుంది.

పలు రైళ్లు రద్దు.. మరికొన్ని దారిమళ్లింపు

ఈ ప్రమాదం నేపథ్యంలో 14 రైళ్లను ఆదివారం రద్దు చేసినట్లు ఆగ్నేయ రైల్వే ప్రకటించింది. మరికొన్నిటిని తాత్కాలికంగా రద్దు చేశామని, కొన్ని రైళ్లను దారి మళ్లించామని తెలిపింది. ఆ వివరాలను ట్విట్టర్ ద్వారా వెల్లడించింది.

భారతీయ రైతులకు విదేశీ మార్కెట్లతో అనుసంధానం

వాల్‌మార్ట్ సరికొత్త వ్యూహం • వారి రిటైల్ సామ్రాజ్య విస్తరణకే : రైతు సంఘ నేతలు

న్యూఢిల్లీ: గ్లోబల్ రిటైలింగ్ దిగ్గజం వాల్‌మార్ట్ ఎనిమిది లక్షల మంది భారతీయ రైతులను నేరుగా విదేశీ మార్కెట్లకు అనుసంధానం చేస్తానంటూ ఓ సరికొత్త పథకాన్ని రంగం మీదికి తెచ్చింది. తొమ్మిది రాష్ట్రాలు, 500కి పైగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పిఒ) నెట్‌వర్క్‌ను సృష్టించి, వారికి విదేశీ మార్కెట్‌లో వ్యాపారం చేసేందుకు అవకాశం కల్పిస్తామని చెబుతోంది. ఇది వాల్‌మార్ట్ వ్యాపారాభివృద్ధి కోసమేననీ, ఇటువంటి వాటివల్ల ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ, ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న రైతు సహకార సంఘాలు, దెబ్బ తింటాయని రైతు నేతలు భయ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

30 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టెక్నోసర్వ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆరేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని అరకులోయలో కాఫీ రైతులతో తన అనుబంధాన్ని ప్రారంభించింది. వారిలో కొంతమందితో ఎఫ్‌పిఒ ఏర్పాటు చేసి నిర్వహణకు సహాయపడింది. అటువంటి ఎనిమిది ఎఫ్‌పిఒలు టెక్నోసర్వ్ ద్వారా పని చేస్తున్నాయని వాల్‌మార్ట్ సంస్థ పేర్కొంది. అదేవిధంగా రాష్ట్రంలో జీడి రైతుల మధ్య పనిచేసే మరొక సంస్థ డిజిటల్ గ్రీన్, సమిష్టి విధానం

వల్ల జీడిపప్పు ధరలు 13 శాతం పెరిగాయని ఆ సంస్థ ప్రతినిధి జూలీ గెహ్రిక్ చెప్పారు. ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్, ఎఫ్‌పిఒలను ప్రోత్సహించడానికి మహిళా రైతుల మధ్య పని చేస్తోందని తెలిపారు. ఈ మూడింటి పరిధిలోని ఎఫ్‌పిఒలతో వాల్‌మార్ట్ ఫౌండేషన్ ద్వారా నిధులు సమకూరుస్తుంది. ఇప్పుడు వాటిని సమన్వయం చేసి నేరుగా రిటైల్ మార్కెట్‌తో అనుసంధానించే నెట్‌వర్క్‌ను వాల్‌మార్ట్ రూపొందించింది. తద్వారా తన రిటైల్ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటుంది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి తొమ్మిది రాష్ట్రాలలో ఎనిమిది లక్షల మంది రైతులతో కనీసం 500 ఎఫ్‌పిఒలు పాల్గొంటున్నాయి. కాఫీ, జీడి, పుదీనా, మామిడి, కూరగాయలు, గోధుమలు, చిరు ధాన్యాలను పండించే చిన్న, సన్నకారు రైతులతో కలిసి పనిచేస్తున్నాయి. వాల్‌మార్ట్ ప్రతినిధి జూలీ గెహ్రిక్ మాట్లాడుతూ.. వాల్‌మార్ట్ లేదా ఫ్లిప్‌కార్ట్.. సంస్థల కోసం కాదనీ, రైతులు వృద్ధి చెందడానికి సహాయం చేస్తున్నామని, ఎఫ్‌పిఒలను బలోపేతం చేయడానికేనని చెబుతున్నారు.

భారతీయ కిసాన్ యూనియన్ (ఏక్తా ఉగ్రహన్) కో-ఆర్డినేటర్ పావెల్ కుస్సా మాట్లాడుతూ.. వాల్‌మార్ట్ వీటిని నడిపేది లాభాల కోసమేనన్నారు. వాల్‌మార్ట్ నియంత్రణలో ఉన్న ఎఫ్‌పిఒలు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లచే నిర్వహించబడే సహకార సంఘాలను బలహీనపరుస్తాయని కూడా ఆయన సందేహపడ్డారు. 'వాల్‌మార్ట్ భారతదేశంలో వ్యవసాయ మార్కెట్‌లోకి ప్రవేశించాలని కోరుకుంటోంది. లాభమే వీరి ఉద్దేశం కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలి. మేము వారి నుండి రైతులకు ఏదైనా మంచిని ఆశించం. వారు తమ ఉత్పత్తులను విక్రయించడానికి, భారతదేశంలో మార్కెట్‌ను సమగ్రపరచడానికి కొత్త ఛానెల్‌ను తవ్వడానికి ప్రయత్నిస్తూ ఉండవచ్చునని కుస్సా అన్నారు. ఎఫ్‌పిఒలను ప్రోత్సహించడం ఇప్పుడేదో వాల్‌మార్ట్ కొత్తగా కాదు. 2020లోనే కేంద్రం పది వేలు కొత్త ఎఫ్‌పిఒలను ప్రారంభించింది. వాల్‌మార్ట్ కూడా గతంలో సెంట్రల్ అమెరికా మరియు మెక్సికోలో ఎఫ్‌పిఒలతో ప్రయోగాలు చేసింది.

లాభాపేక్ష లేని సంస్థలు జోక్యాలు నిజంగా సహాయపడతాయని భావిస్తాయి. వాల్‌మార్ట్ సహాయంతో అరకులోయలోని కాఫీ రైతుల మధ్య ఎఫ్‌పిఒలలో కప్పింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని, తద్వారా ప్రతి బ్యాచ్ కాఫీ కప్పు నాణ్యతను గుర్తించగలుగుతామని టెక్నోసర్వ్ కంట్రీ హెడ్ పునీత్ గుప్తా చెప్పారు. "ఈ జోక్యాల ద్వారా, మేము బ్లూ టోకై, స్టార్‌బక్స్ వంటి పెద్ద సంస్థాగత కొనుగోలుదారుల సమూహాన్ని తీసుకువచ్చాం. కాబట్టి, వారు వచ్చి ఈ రైతు ఉత్పత్తిదారుల కంపెనీల నుండి ఈ కాఫీని కొనుగోలు చేస్తారు, అరకులోని 5 శాతం కాఫీ రైతులతో ఈ సంస్థ పనిచేస్తుందని గుప్తా పేర్కొన్నారు. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో వారి అనుభవాలతో జ్ఞానాన్ని పంచుకోవడం ప్రయోజనకరమని డిజిటల్ గ్రీన్ కంట్రీ డైరెక్టర్ కృష్ణన్ పల్లసన చెప్పారు.

నేటి నుంచి పూర్తిరోజు పాఠశాలలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పాఠశాలలు సోమవారం నుంచి పూర్తిస్థాయిలో నడవనున్నాయి. వేసవి సెలవుల అనంతరం ఈ నెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఈ నెల 24 వరకు పాఠశాల విద్యాశాఖ ఒంటిపూట బడులు నిర్వహించింది. వాతావరణం సాధారణ స్థితికి వచ్చిందని, కాబట్టి బడులను పూర్తిస్థాయిలో నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పి పార్వతి ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఎస్‌సిఇఆర్‌టి అకడమిక్ క్యాలెండరు 2023-24 ప్రకారం సోమవారం నుంచి పూర్తిస్థాయిలో విద్యాశాఖ పాఠశాలలను నిర్వహించాలని అన్ని యాజమాన్యాలనూ ఆదేశించారు. ప్రాథమిక తరగతుల విద్యార్థులు (1 నుంచి 5) ఉదయం 9 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు, ఉన్నత పాఠశాలల విద్యార్థులు (6 నుంచి 10) ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలు జరుగుతాయి. ఈ నెల 26, 27 తేదీల్లో అన్ని యాజమాన్యాలూ పాఠశాలల తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఈ సమావేశంలో ఐదేళ్ల నుంచి విద్యారంగంలో ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాల గురించి సభ్యులకు తెలపాలని పేర్కొంది. మనబడి నాడు-నేడు, అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న ఆణిముత్యాలు, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియంలో బోధన, వీ లవ్ రీడింగ్, లర్న్ ఎ వర్డ్ ఎ డే, సబ్జెక్టు టీచర్ల ఏర్పాటు, రాగిజావ గ్లాసులు ఇవ్వడం, ఇంటర్నెట్ సదుపాయం కల్పన తదితర కార్యక్రమాలను వివరించాలని తెలిపింది. సమావేశ నిర్వహణ ఫొటోలను విద్యాశాఖ అధికారికి సమర్పించి, ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొంది.

అశాస్త్రీయ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

- సైన్స్ అవార్డుల రద్దుపై జెవివి రౌండ్ టేబుల్ సమావేశం

లోపలి పేజీలో..

మణిపూర్ సిఎంను మార్చాలి

- తిరుగుబాటు దళాలను నిరాయుధులను చేయాలి
- జాతీయ సదస్సు తీర్మానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'పక్షపాతంతో వ్యవహరిస్తున్న మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ నిష్క్రియంగా ఉన్నారు. ఆయనను తన పదవి నుండి తొలగించాలి' అని జాతీయ కన్వెన్షన్ తీర్మానించింది. ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో మణిపూరి సమాధావన్‌తో జరిగిన సదస్సులో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, జెడియు, ఫార్వర్డ్ బ్లాక్, ఎన్‌సిపి, ఆప్, ఆర్‌ఎస్‌పి, శివసేన (ఉద్ధవ్ థాకరే), టిఎంసి పాల్గొన్నాయి. తిరుగుబాటు సాయుధ దళాల నిరాయుధీకరణ లేకుండా శాంతి సాధ్యం కాదని కూడా కన్వెన్షన్ పేర్కొంది. మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత ఓక్రమ్ ఇబోబి సింగ్ మాట్లాడుతూ.. శనివారం హోంమంత్రి అమిత్ షా పిలిచిన అఖిలపక్ష సమావేశం ఒక ప్రహసనమని, మాట్లాడటానికి ఐదు నిమిషాల సమయం ఇవ్వలేదని ఆరోపించారు. అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటున్న మణిపూర్ రాష్ట్రంలో వందలాది మంది మరణిస్తున్నా.. ప్రధాని మౌనం దిగ్భ్రాంతికరమని అన్నారు. ప్రధానిని కలిసేందుకు ప్రతినిధుల బృందం పది రోజులకుపైగా ఢిల్లీలో వేచి ఉందని, అమిత్ షా పర్యటన తరువాత కూడా హింస పెరుగుతోందని అన్నారు.సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు నిలోత్పల్ బసు మాట్లాడుతూ.. రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడంలో ప్రధాని నరేంద్ర మోడీ విఫలమయ్యారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతనే మణిపూర్‌లో అశాంతి నెలకొందని, బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన తెలపాలని బసు అన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. మణిపూర్ రాజకీయ విపత్తు అని ఆరోపించారు. ప్రజలు సామాజిక, మానవ హక్కుల క్షీణతను ఎదుర్కొంటున్నారని అన్నారు. అఖిలపక్ష బృందాన్ని పంపాలన్న సిఫార్సును కూడా అమిత్ షా తిరస్కరించారని విమర్శించారు. తక్షణమే అందరి విశ్వాసంతో చర్చ జరగాలని, ప్రజలు ముఖ్యమంత్రిని మార్చాలనుకుంటే మార్చాలన్నారు. శాంతిని నెలకొల్ప డంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రాణాలను, ఆస్తులను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. వివాదాన్ని అదుపు చేసేందుకు సిద్ధంగా లేని ప్రధాని బాధ్యత ఏమిటని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా ప్రశ్నించారు. పుల్వామా తరహాలోనే మణిపూర్ వివాదం కూడా రాజకీయ లబ్ధి పొందేందుకు మరో ప్రయత్నమేనని పేర్కొన్నారు. ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి దేవరాజన్, జెడియు ఎంపి అనిల్ హెగ్డే, ఆర్‌ఎస్‌పి జాతీయ సెక్రటేరియట్ సభ్యుడు ఆర్‌ఎస్ థాగర్ మాట్లాడారు. ఈ సమావే శంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు హన్నన్ మొల్లా, సిపిఎం మణిపూర్ రాష్ట్ర కార్యదర్శి క్షేత్రమయుం ఎస్ శాంత, మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కె మేఘచంద్ర సింగ్, సిపిఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎల్ సోతిన్‌కుమార్ సింగ్, జెడియు అధ్యక్షులు బీరెన్ సింగ్ పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో మాట్లాడుతున్న నిలోత్పల్ బసు

సిపిఎం సీనియర్ నేత ప్రభాకరరావు ఇకలేరు

ప్రజాశక్తి- తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

మర్సకట్ల ప్రభాకరరావు (ఫైల్)

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పిటిసి సభ్యులు మర్సకట్ల ప్రభాకరరావు (60) ఆదివారం తెల్లవారుజామున 3.30 గంటలకు మృతి చెందారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎన్‌ఆర్‌ఐలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు ఉన్నారు.

30న రైతు సంఘం మహాధర్నా నేపథ్యంలో తిరువూరు మండలం ఎర్రమాడుకు ఈ నెల ఏడో తేదీ సాయంత్రం వెళ్లి రైతులతో మాట్లాడి తిరిగి బైక్‌పై ఇంటికి వెళ్తున్నారు. మునకుళ్ల శివాలయం వద్ద రాత్రి 7.30 గంటల సమయంలో ఆయన బైకుపైకి గేదెలు దూసుకురావడంతో కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గత 18 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ మృతి చెందారు. కుటుంబసభ్యులు గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

3న పంచాయతీరాజ్ కమిషనరేట్ ముట్టడి

- సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పాపారావు

ప్రజాశక్తి- గుంటూరు

పంచాయతీలకు కేంద్రం నుంచి విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల మూడున పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు తెలిపారు. అవసరమైతే విజయవాడలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ ఎక్కడికక్కడ మంత్రుల, ముఖ్యనేతల ఇళ్లను ముట్టడిస్తామని, సర్పంచ్‌లు అంటే ఏంటో చూపిస్తావని చెప్పారు. ఆదివారం ఆయన గుంటూరులోని అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండున్నరేళ్లుగా పంచాయతీలకు నిధులు లేక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని, అనేకమంది ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో తామే ఢిల్లీ వెళ్లి, కేంద్ర మంత్రితో మాట్లాడి నిధులు తెచ్చుకున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2210 కోట్లకుగానూ కేంద్రం రూ.988 కోట్లు గత

నెల 15న విడుదల చేసిందని, వాటిని నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల ఖాతాల్లో జమ చేయలేదని తెలిపారు. గతంలో ఎప్పుడూ ఈ పరిస్థితి లేదన్నారు. ఎన్నో హామీలతో సర్పంచ్‌లుగా ఎన్నికైన తాము నిధులు లేక, అభివృద్ధి పనులు చేపట్టలేక ప్రజల ముందు తలెత్తుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డే కారణమని విమర్శించారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు అభివృద్ధినీ పట్టించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాము కూడా వైసిపినేనని, కానీ పార్టీ వేరు, గ్రామాల అభివృద్ధి వేరనే విషయాన్ని సర్పంచ్‌లంతా గుర్తించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా హక్కుల కోసం పోరాడాలని కోరారు. ముట్టడిలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.కృష్ణమోహన్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎం.మనోహర్, నాయకులు అశోక్‌కుమార్, లలితకుమారి, ఆరుదల సాంబశివరావు, మబ్బు సుధాకర్ శిరీష, సరోజిని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొట్టిన టిప్పర్
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్ నుంచి భూపాలపట్నం వెళ్లే జాతీయ రహదారిపై మారుతీ వ్యాగనర్ కారును ఎదురుగా అతివేగంగా వస్తున్న టిప్పర్.. ఢీకొట్టడంతో కారులోని నలుగురు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఆత్మకూరు సిఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా కాశీబుగ్గకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన అనుముల నర్సింహస్వామి (52), వెల్దండి సాంబరాజు (40), వెల్దండి ఆకాంక్ష (26), వెల్దండి లక్ష్మి ప్రసన్న(6).. ములుగు జిల్లా మేడారానికి వెళ్లి వనదేవతలను దర్శించుకొని తిరిగి వస్తున్నారు. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పత్తిపాక క్రాస్ రోడ్డు సమీపంలో వారి కారును వరంగల్ నుంచి శాయంపేట మిగతా 5లో

సాంఘిక బహిష్కరణ అమానుషం

- తిరుమలాయపాలెం పెత్తందార్లపై కఠిన చర్యలు
- వామపక్షాల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో దళితులపై పెత్తందారుల అరాచకాలను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. తిరుమలాయపాలెం ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని దళితులపై దాడికి పాల్పడిన పెత్తందారులను, వారికి కొమ్ము కాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. తొలగించిన ప్రాంతంలోనే అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని కోరాయి. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణతోపాటు వై సాంబశివరావు (సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసి), జాస్తి కిషోర్‌బాబు (సిపిఐ(యంఎల్)), కాటం నాగభూషణం (యంసిపిఐ(యు)), యన్ మూర్తి (సిపిఐ(యంఎల్) లిబరేషన్), చిట్టిపాటి వెంకటేశ్వర్లు (సిపిఐ(యంఎల్) న్యూడెమొక్రసి), బిఎస్ అమర్‌నాథ్ (యస్‌యుసిఐ(సి)), పివి సుందరరామరాజు (ఫార్వర్డ్ బ్లాక్), జానకి రాములు (రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ) ఆదివారం ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. తిరుమలాయపాలెంలోని ప్రభుత్వ స్థలంలో దళిత యువత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటే సహించలేని పెత్తందారులు విగ్రహాన్ని తొలగించడమే కాకుండా దళితులపై దాడులకు తెగబడ్డారని పేర్కొన్నారు. వారికి తిండి, నీరు, మందులు, కనీస అవసరాలు ఏవీ అందకుండా సాంఘిక బహిష్కరణ చేయడం అమానుషమని తెలిపారు. దళితులకు వస్తువులు ఏమైనా అమ్మితే జరిమానా విధిస్తామని దుకాణాలకు ఆదేశాలు జారీచేశారని పేర్కొన్నారు. నిత్యావసరాలు అందజేయడానికి వెళుతున్న దళిత సంఘాల కమిటీ వాహనాలను పోలీసులు అడ్డుకుని తిప్పి పంపడం సరైందికాదని పేర్కొన్నారు. చట్టప్రకారం శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు కూడా దళిత యువకులపై దాడి చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా దళిత భరోసా యాత్ర చేస్తుంటే దాన్ని కూడా సహించలేక పోలీసులు అడ్డుకుని విచక్షణారహితంగా అరెస్టులు చేశారన్నారు. పోలీసుల అండతోనే పెత్తందారులు అడ్డూఅదుపు లేకుండా దళితులను వేధిస్తున్నారన్నారని తెలిపారు. గ్రామ బహిష్కరణ వార్తలు వస్తున్నా ఇప్పటి వరకూ ఎస్‌సి కమిషన్ జోక్యం చేసుకోకపోవడం తగదన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా సహించలేని స్థితిలో ఉండడమంటే రాష్ట్రంలో కులవివక్ష ఎంత తీవ్రంగా వుందో అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని దళితులపై దాడులు, సాంఘిక బహిష్కరణను విధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దళితులకు అండగా నిలవాలని కోరారు.

సమసిపోయింది..

- రష్యాలో తేలిపోయిన తిరుగుబాటు!!
- గంటల వ్యవధిలోనే పరార్
- బెలారస్‌లో ఆశ్రయం పొందిన ప్రిగోజిన్

ప్రజాశక్తి-హైదరాబాద్

యూజెనీ ప్రిగోజిన్.."వ్యాగ్నర్" అనే ఒక రష్యన్ కిరాయి సైన్యానికి అధిపతి. ఈ కిరాయి సైన్యం ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరపున ప్రముఖంగా పాల్గొంటోంది. అలాంటిది శుక్రవారం సాయంత్రం రష్యా పైనే తన సాయుధ తిరుగుబాటును ప్రకటించింది. ప్రిగోజిన్ 30 నిమిషాల వీడియోని విడుదల చేయటం ద్వారా ఈ తిరుగుబాటును ప్రకటించాడు. ఈ వీడియోలో రష్యన్ సైనిక నాయకత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన విమర్శలు చేయటమే కాకుండా రష్యన్ పాలక వర్గంలోని నాటో అనుకూల గ్రూపు మద్దతును కోరుతున్నట్టు చెప్పాడు. ఇలా శుక్రవారం సాయంత్రం మొదలైన సైనిక తిరుగుబాటు శనివారం సాయంత్రంకల్లా అంతం అయింది. బెలారుస్ అధ్యక్షుడు, అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రిగోజిన్ రష్యాను వదిలి బెలారుస్‌లో ఆశ్రయం పొందాడు. రష్యన్ రహస్య సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) ప్రిగోజిన్ తిరుగుబాటుపైన మొదలెట్టిన విచారణను నిలిపివేసింది.

శనివారం ఉదయం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ప్రిగోజిన్ నాటో కుట్రలో భాగంగా వ్యవరిస్తున్నాడని అన్నాడు. "నేడు రష్యా తన భవిత కోసం నియో నాజీలు, వారి మద్దతుదార్లతో భయంకరమైన పోరాటం చేస్తున్నది.



రష్యా సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ దుకాణంలో అమ్మకానికి పెట్టిన పుతిన్, వ్యాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ తదితరుల ఫేస్‌మాస్క్‌లు

పశ్చిమ దేశాల యావత్ సైన్యం, ఆర్థిక, సమాచార యంత్రాంగం అంతా మనకు వ్యతిరేకంగా సమీకరించబడ్డాయి" అని పుతిన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రంకల్లా తాము ఆక్రమించిన రోస్తోవ్-ఆన్-డోన్ సైనిక కేంద్ర కార్యాలయాన్ని వ్యాగ్నర్ సైన్యం వీడనున్నదని ప్రిగోజిన్ ప్రకటించాడు.

తిరుగుబాటుకు కారణాలు

ప్రిగోజిన్ అసలు తిరుగుబాటు ఎందుకు చేశాడు? అనే ప్రశ్నకు సమాధానాన్ని వెతుకుదాం. మొదటి కారణమేమంటే.. రష్యా ప్రభుత్వ, సైనిక యంత్రాంగంతో ఆయన పడుతున్న ఘర్షణ పతాక స్థాయికి చేరుకుంది. తిరుగుబాటు ప్రారంభానికి ముందు యుద్ధాన్ని తగినంత తీవ్ర స్థాయిలో నడపటం లేదని ఆయన రష్యా రక్షణ మంత్రి షోయిగు పై ఆరోపణలను గుప్పించాడు. వ్యాగ్నర్‌కు చేసిన నిధుల కేటాయింపులో గణనీయంగా కోత విధించారనేది మరో ఆరోపణ. ఈ నెల మొదట్లో వ్యాగ్నర్ దళాలు రష్యా సైనిక నాయకత్వం నియంత్రణలో పనిచేయాలని పుతిన్ చేసిన సూచనను ప్రిగోజిన్ తిరస్కరించాడు. దీర్ఘకాలంగా పుతిన్ ఆశ్రయం పొందిన ప్రిగోజిన్ సైన్యంపట్ల దురుసుగా వ్యవహరిస్తుండటంతో సైనికాధికారులు విసుగుచెందారు. ఉక్రెయిన్‌లో వ్యాగ్నర్ దళాలు కొంత వరకు ఉపయోగపడినా సైనికాధికారుల యుద్ధ నిర్వహణలో ప్రిగోజిన్ జోక్యం ఎక్కువైంది. తనకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోకుండా ఉండటం కోసం ప్రిగోజిన్ ఈ సైనిక తిరుగుబాటుకు ప్రయత్నించాడు.

రెండో కారణం: గత 24 నుంచి 36 గంటల కాలంలో నాటో ఏమీ చేయకుండా చోద్యం చూస్తూ ఉందని అనుకోవటమంటే అంతకన్నా అమాయకత్వం మరొకటి ఉండదు. నాటో కూటమి ప్రిగోజిన్‌తో సంబంధాలు కొనసాగిస్తుందనేది సుస్పష్టం. ఈ తిరుగుబాటు జరిగిన కాలంలో ప్రిగోజిన్ నాటో అనుకూల ధోరణిని వ్యక్తం చేయటాన్ని మరోలా వివరించటం కుదరదు. తిరుగుబాటుకు ఇదే తగిన సమయమని ప్రిగోజిన్‌తో టచ్‌లో వున్న నాటో వర్గాలు సూచించి ఉంటాయి. ఉక్రెయిన్ ప్రతిదాడి మొదలయిన మూడు మిగతా 5లో

28న 'మన్యం'లో అమ్మఒడి నగదు జమ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జగనన్న అమ్మఒడి పథకం నాలుగో ఏడాది నిధులు ఈ నెల 28న విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో బుధవారం పర్యటించనున్నారు. చినమేరంగి పాలిటెక్నిక్ కళాశాల సభ జరగనుంది. ఈ సభలో బటన్ నొక్కి విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమచేయనున్నారు. ప్రస్తుతం అమ్మఒడి అర్హుల జాబితా గ్రామ, వార్డు సచివాలయాలకు చేరుకుంది. ఈ జాబితాను సచివాలయ అధికారులు వెరిఫికేషన్ చేస్తున్నారు. విద్యార్థి హాజరు 75 శాతం ఉంటేనే అర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దీంతోపాటు ఇతర సంక్షేమ పథకాలకు వర్తించే నిబంధనలే ఈ పథకానికి వర్తిస్తాయి.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

తిరుమలాయపాలెం ఘటనలపై చర్యలు తీసుకోండి

- డిజిపికి కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో దళితులపై జరుగుతన్న దాడులపై తక్షణం చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి ఆదివారం డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డికి వినతిపత్రం పంపారు. తిరుమలాయపాలెం ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని దళితులపై దాడికి పాల్పడిన పెత్తందారులను, వారికి కొమ్ము కాస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఖరారు కాని డిగ్రీ ఫీజులు

- ప్రవేశాల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిగ్రీ ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయకపోవడంతో ప్రవేశాల గడువును ఉన్నత విద్యామండలి పొడిగించింది. ప్రవేశాల గడువును జులై 5 వరకు పొడిగిస్తూ ఉన్నత విద్యామండలి తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. మూడేళ్లకొకసారి డిగ్రీ కోర్సుల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. 2023-24, 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజులను నిర్ణయించి ఎపి ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో అడ్మిషన్ల గడువును పెంచుతూ ఎపి ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. ఈ నెల 26 నుంచి 30 వరకు జరగాల్సిన వెబ్ ఆప్షన్లను జులై 7 నుంచి 12 వరకు జరగనున్నట్లు తెలిపింది. జులై 3న ఉండాల్సిన సీట్ల కేటాయింపును జులై 16కు మార్చింది. జులై 4న ప్రారంభం కావాల్సిన కళాశాలలను జులై 17కు వాయిదా వేసింది.

రాష్ట్రంలో బిసిలకు రక్షణ లేదు

- గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో సినీ నటుడు సుమన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో బలహీన వర్గాలకు రక్షణ లేదని సినీ నటుడు సుమన్ అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సుమన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులానికి ఒక పార్టీ ఉందని, బిసిలకు మాత్రం ఏ పార్టీ లేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ బిసిలకు అత్యధిక సీట్లు ఇస్తే ఆ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బిసిలకు ఎక్కువ సీట్లు ఇవ్వడం వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పదవ తరగతి విద్యార్థిని కిరాతకంగా హత్య చేసినా ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోలేదని, ఇందుకు ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకురాలు గౌతు శిరీష మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో ఎన్నో త్యాగాలను చేసిన మహోన్నత వ్యక్తి లచ్చన్న అని తెలిపారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. ప్రముఖ న్యాయవాది కారంకి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో టిడిపి నాయకులు ఈడే మురళీ కృష్ణ, రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు రామ్ గోపాల్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చలమోలు అశోక్ గౌడ్, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ 11 శాతమే

- నాలుగు మాసాల్లో ప్రోగ్రెస్ నిల్
- పోలవరంపై కేంద్రం తాజా సమాచారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా జాతీయ ప్రాజెక్టు హోదా పొందిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల అటు కేంద్రం ఇటు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మరోసారి అధికారికంగా బహిర్గతమైంది. నిర్వాసితులకు భూసేకరణ, సహాయ పునరావాసం (ఆర్ అండ్ ఆర్) విషయంలో సాచివేత తాజాగా సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) కింద వెల్లడైన వివరాలతో రూఢీ అయింది. హైదరాబాద్‌లోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ (కృష్ణా గోదావరి భవన్) విభాగం ఈ నెల 13న పోలవరం స్థితిని తెలిపింది. భూసేకరణకు రూ.11,976.77 కోట్లు కావాలని అంచనా వేశారు. ఇప్పటికి భూసేకరణలో ప్రగతి 67.43 శాతం మాత్రమే. ఇంకా 54,257 ఎకరాలు సేకరించాలి. ఆర్ అండ్ ఆర్ విషయానికొస్తే ఈ కాంపొనెంట్‌కు రూ.23,674.77 కోట్లు అవసరమవుతాయన్నారు. ప్రాజెక్టుతో ముంపునకు గురవుతున్న కుటుంబాల్లో ఇప్పటికి కేవలం 11.02 శాతం కుటుంబాలనే తరలించారు. ఆర్ అండ్ ఆర్‌లో భాగమైన ఇళ్లు, మరుగుదొడ్లు, బ్రిడ్జిలు, డ్రైన్లు, రోడ్ల నిర్మాణాల ప్రగతి అధోగతిలో ఉంది. భూసేకరణ, సహాయ పునరావాసం ప్రోగ్రెస్ గడచిన నాలుగు మాసాల్లో పేలవంగా ఉంది. కొన్ని పనులు అసలు మొదలు కాలేదు. ఇదే సమయంలో ప్రాజెక్టు హెడ్‌వర్క్స్, కుడి ప్రధాన కాల్వ, ఎడమ ప్రధాన కాల్వ నిర్మాణాలకు ప్యాకేజీల వంతున కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. వాటి విలువ రూ.11,784.24 కోట్లు. ఇప్పటికి ఎర్త్ వర్క్ 87.67 శాతం, కాంక్రీట్ పనులు 81.14 శాతం, స్ట్రక్చర్స్ 69.83 శాతం పూర్తయ్యాయి. కాంక్రీట్ అప్రోచ్ ఎగ్జిట్ ఛానల్ ప్రగతి సున్నాగా ఉంది. కేంద్ర జల వనరుల విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినతుల మేరకు చేసిన పనులకుగాను కేంద్ర ఆర్థిక శాఖ 2019-23 మధ్య రూ.7,654.23 కోట్లు రీయింబర్స్ చేసింది. ప్రాజెక్టు ఆలస్యం కావడానికి పేర్కొన్న కారణాల్లో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ జాప్యాన్ని రెండవ కారణంగా జలశక్తి మంత్రిత్వ శాఖ పేర్కొంది. పరిస్థితి ఈ విధంగా ఉన్నప్పటికీ 2024 మార్చి నాటికి ప్రధాన జలాశయం, జూన్ చివరాఖరికి డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణాలు పూర్తి చేసి ఆయకట్టుకు నీరివ్వాలన్నది తాజా డెడ్‌లైన్‌గా తెలిపింది. భూసేకరణ, ఆర్ అండ్ ఆర్‌లను ఈ ఏడాది చివరికి పూర్తి చేయాలని గడువు విధించామని వెల్లడించింది.

భూసేకరణ

సేకరించాల్సిన భూమి	1,67,765.13 ఎకరాలు
సేకరించింది	1,13,119.07 ఎకరాలు
ఇంకా సేకరించాల్సింది	54,257.29 ఎకరాలు

సహాయ పునరావాసం

వివరం	మొత్తం చేయాల్సింది	చేసింది	ఇంకా చేయాల్సింది	ప్రోగ్రెస్ శాతం
ముంపు కుటుంబాలు	1,06,006	11,677	94,329	11.02
ఇళ్ల నిర్మాణం	13,928	11,525	2,413	82.69
టాయిలెట్స్	13,799	10,990	2,809	79.64
ఇంట్రా బ్రిడ్జిలు	726	273	453	37.60
రోడ్లు (మీటర్లు)	2,84,939	1,25,254	1,59,685	43.96
డ్రైన్లు (మీటర్లు)	5,07,330	2.54.867	2,52,463	50.24

ఆగస్టు 12, 13 తేదీల్లో ఐలు రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

గుంటూరులో ఆగస్టు 12, 13 తేదీల్లో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర మహాసభ గుంటూరులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపర శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరులో ఆదివారం నిర్వహించిన ఐలు సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, వివిధ రాష్ట్రాల నుంచి న్యాయవాదులు ప్రతినిధులుగా పాల్గొంటారని తెలిపారు. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు- పరిష్కార మార్గాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ తదితర అంశాలపై మహాసభలో చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఐలు నాయకులు సయ్యద్‌బాబు, సలీం, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే వైసిపి అరాచకాలకు స్వస్తి

- నాయుడుపేట రోడ్ షోలో లోకేష్

ప్రజాశక్తి- నాయుడుపేట (తిరుపతి జిల్లా)

రాష్ట్రంలో వైసిపి అరాచకాలకు ప్రజలే స్వస్తిపలకాలని అనుకుంటున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర 137వ రోజుకు చేరింది. ఆదివారం పాదయాత్ర సూళ్లూరుపేట నియోజకవర్గంలోని నాయుడుపేట మండలం మేనకూరు నుంచి ప్రారంభమై తిమ్మాజి కండ్రిగ, నాయుడుపేట, దుర్గా సెంటర్, ఆర్‌టిసి బస్టాండ్, తుమ్మూరు, మర్లపల్లి మిట్ట, మర్లపల్లి మీదుగా అన్నమేడు వరకు సాగింది. ఆయా సభల్లో లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో అరాచకాలు, అక్రమాలు ఎక్కువయ్యాయని, గంటకో హత్య, రోజుకో కిడ్నాప్, పూటకో అత్యాచారం జరుగుతున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో ఏ ఒక్కరికి భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. అమర్నాథ్ గౌడ్ హత్య ఇందుకు నిదర్శనమని తెలిపారు. అమర్నాథ్ మృతదేహాన్ని చూసేందుకైనా ముఖ్యమంత్రి వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ దుర్మార్గాలకు తెర దింపే సమయం ఆసన్నమైందని, అన్నపూర్ణ లాంటి ఆంధ్రను మరో బీహార్‌గా మార్చేసిన మతిలేని పాలనకు ప్రజల తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పాలని కోరారు. పాదయాత్రలో టిడిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ టిడిపి నాయకులు శీరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి పాల్గొన్నారు.

కులం ఆధారంగా రాజకీయాలు చేయలేను

గోదావరి జిల్లాల నుంచే రాష్ట్ర రాజకీయాల్లో మార్పు మొదలు కావాలి : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-రాజోలు

వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రౌడీలు, గుండాలను వెనకేసుకొస్తోందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో ఆదివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. తాను వారాహీ యాత్ర ద్వారా ప్రజల ముందు నిజాలను చెప్పే ప్రయత్నం చేస్తుంటే తనపై దాడికి ప్రయత్నాలు జరిగాయని అన్నారు. నేరగాళ్ల బెదిరింపులకు మంచివాళ్లు కూడా లొంగిపోతారని వ్యాఖ్యానించారు. వైసిపిలో చేసినట్లు తాను కులం ఆధారంగా రాజకీయాలు చేయలేమని స్పష్టం చేశారు. వైసిపి పాలన నుంచి ఉమ్మడి గోదావరి జిల్లాలను విముక్తి చేయాలని కోరారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 34 నియోజకవర్గాలపై జనసేన దృష్టి సారించిందని వెల్లడించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పి.గన్నవరంలో జనసేన జెండా ఎగురవేయాలని కోరారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా సామాన్యులకు అండగా ఉండాలనే లక్ష్యంతో కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ స్థాపించానని పేర్కొన్నారు. 2014లో జనసేన పార్టీని స్థాపించినప్పుడు తాను చెప్పిన మాటలను పవన్ ప్రస్తావించారు. 2019లో జనసేన పార్టీని రాజోలు నియోజకవర్గంలో గెలిపించి మార్పు కోసం చిరుదీపం వెలిగించారన్నారు. అది భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా అఖండ జ్యోతిగా మారి ప్రజలందరికీ వెలుగునిస్తుందని పేర్కొన్నారు. జనసేన నుంచి గెలిచి వైసిపిలో చేరిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు పేరు ప్రస్తావించకుండానే పార్టీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వదిలి వెళ్లిపోయారని విమర్శించారు. ఆయన వెళ్లిపోయినా పార్టీని వీడకుండా ప్రజలంతా అండగా ఉన్నారన్నారు. గోదావరి జిల్లాల నుంచే వైసిపిపై యుద్ధం మొదలవ్వాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. పాలించే నాయకుడు నిజాయితీపరుడైతే ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీలో గ్రూపులు ఉండడం తప్పులేదని.. అందరూ జనసేన అభివద్ధికి కృషి చేయాలే తప్ప గ్రూపులపోరు పార్టీకి ఓటమి చేకూర్చకూడదని పవన్ అన్నారు. అంతకు ముందు మలికిపురం మండలంలోని దిండి రిసార్ట్స్‌లో నియోజకవర్గ నేతలు, ముఖ్య కార్యకర్తలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. నేరగాళ్ల రాజకీయాలు చేస్తే రాష్ట్రం నాశనం అవుతుందని తెలిపారు. ప్రజల హక్కులకు భంగం కలిగితే పోరాడతా.. ఎదురు తిరుగుతా అని హెచ్చరించారు.

మలికిపురం సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

మీడియాతో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) ఎన్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఎపి ఎన్‌జిఒ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి జానిపాషా మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని ప్రయత్నం కొనసాగిస్తున్నామన్నారు. సచివాలయ ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలని, సచివాలయ ఉద్యోగులు విధుల్లో చేరినప్పటి నుంచి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ఉద్యోగులకు యూనిఫారమ్ తొలగించాలని, సచివాలయ ఉద్యోగులందరికీ ప్రమోషన్ ఛానెల్ కల్పించాలని, రికార్డు అసిస్టెంట్ పేస్కేల్‌ను తొలగించి జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు అమలు చేయాలని, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులకు పూర్తిస్థాయి బాధ్యతలు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమ కృష్ణా జిల్లా ఎన్‌జిఒ అధ్యక్షులు విద్యాసాగర్ పాల్గొన్నారు. సమావేశానాంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

ఫెడరేషన్ అధ్యక్షులుగా జానిపాషా

ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా ఎమ్‌డి జానిపాషాతోపాటు కార్యదర్శిగా పుట్టి రత్నం, 21 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జగన్ పాలనపై వ్యతిరేకత

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని శాసనమండలి ప్రతిపక్ష నేత, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి లేదని, పేదల సంక్షేమానికి ఎడాపెడా కోతలు అని విమర్శించారు. 27 బిసి పథకాలు, 29 ఎస్‌సి పథకాలు, 17 ఎస్‌టి పథకాలు, 10 మైనార్టీ సంక్షేమ పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. ప్రజాధనం పెద్దఎత్తున స్వాహా అయిందని, జగన్, వైసిపి ఎమ్మెల్యేలు పోటీపడి జనం సొమ్మును మింగేస్తున్నారని ఆరోపించారు. ప్రతి మంత్రిత్వశాఖలోనూ అవినీతి కుంభకోణాలే అని, దోచుకో, పంచుకో, తినుకో అన్నట్లుగా ఉందని పేర్కొన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం మైనార్టీలంతా జగన్ బాధిత వర్గాలేనని, సుధాకర్, అచ్చెన్న, విక్రమ్, అబ్దుల్ సలాం, మిస్బా, మంత్రూబాయి వంటి ఎందరో ప్రాణాలను బలిగొన్నారని విమర్శించారు. జగన్ తయారుచేసిన మూకలే జగన్‌పై తిరుగుబాటు చేస్తారని, విశాఖలో వైసిపి ఎంపి కుటుంబ కిడ్నాపే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ పాలనలో కాపులకు జరుగుతున్న అన్యాయంపై కాపు మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడరని టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. జగన్ పాలనలో జరిగిన అన్యాయం 40 ఏళ్లలో కాపులకు ఎన్నడూ జరగలేదని ఒక ప్రకటనలో విమర్శించారు. కాపు కార్పొరేషన్ ద్వారా అందాల్సిన 45 వేల రుణాలను రద్దు చేశారని, వ్యతిరేకత పెరగకుండా ఉండేందుకు కాపు నేస్తం అంటూ కొత్త మోసానికి తెరలేపారని పేర్కొన్నారు. కంతేరు దళితులపై దాడికి పాల్పడిన వైసిపి నేత కళ్లం హరికృష్ణారెడ్డిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కోరారు. ఈ మేరకు డిజిపికి లేఖ రాశారు. దాడి జరిగి 48 గంటలు గడుస్తున్నా.. నేరస్తులపై పోలీసులు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. దళితులపై ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్

అశాస్త్రీయ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

- సైన్స్ అవార్డుల రద్దుపై జెవివి రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అశాస్త్రీయమైన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాలు డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ జులై 2న విజయనగరం పట్టణంలో సైన్స్ వాక్ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. 'సైన్స్ అవార్డుల రద్దు శాస్త్రీయ పురోగతికి అవరోధం' అన్న అంశంపై ఆదివారం విజయనగరంలోని జిల్లా పరిషత్ మినిస్టీరియల్ హాల్‌లో జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళీధర్ మాట్లాడుతూ సైన్స్ అవార్డులు రద్దు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం దేశాన్ని మరింత వెనక్కి నెట్టడమేనన్నారు. దేశంలో ఇప్పటికే అశాస్త్రీయమైన ఆలోచనలు, మూఢనమ్మకాలతో వెనుకబడిందని, ఇటువంటి సమయంలో అవార్డులను రద్దుచేయడమంటే శాస్త్రీయ ఆలోచనల స్థానంలో అశాస్త్రీయమైన దృక్పథాన్ని నింపడమేనని విమర్శించారు. ఇటువంటి చర్యలు దేశానికి వినాశనమని పేర్కొన్నారు. ఐఎంఎ పూర్వ అధ్యక్షులు డాక్టర్ విఎస్ ప్రసాద్‌తోపాటు పిఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్, యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఎపిఎన్‌జిఒస్, యునైటెడ్ మెడికల్స్ యూనియన్, ఎపిడబ్ల్యుజెఎఫ్, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, జెవివి సమతా విభాగం నాయకులు కూడా సైన్స్ అవార్డుల రద్దును, కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించారు. సమావేశంలో వివిధ ప్రజా, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు, వైద్యులు, మేధావులు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి విక్రేతలు అరెస్టు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు జిల్లా తెనాలిలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1.25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ తెలిపారు. గుంటూరులోని ఎస్‌పి కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. తెనాలిలోని చినరావూరుకు చెందిన పోతర్లంక కిరణ్, మారీసుపేటకు చెందిన మోపిదేవి వెంకటసాయి, నందులపేటకు చెందిన నీలం లీలాసాయితేజ, గొట్టిపాటి అక్షయ అనే నలుగురు యువకులు రామలింగేశ్వరపేట ఆర్‌టిసి డిపో వద్ద గంజాయి విక్రయిస్తుండగా అరెస్టు చేసినట్టు తెలిపారు. వ్యసనాలకు అలవాటుపడిన వీరు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో విశాఖ జిల్లా అరకు ప్రాంతానికి వెళ్లి గంజాయి తీసుకొచ్చినట్టు ఎస్‌పి వివరించారు. సరఫరా దారులను కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నిందితుల నుంచి రూ.60 వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో ఐదుగురు వ్యక్తులపై పిడి యాక్టు అమలు చేశామన్నారు. నిందితులు గంజాయి విక్రయించటానికి బైక్ దొంగతనం చేశారని, ఈ వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెనాలి డిఎస్‌పి బి.జనార్ధనరావు, సిఐ కె.చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

అదానీ గంగవరం పోర్టు కార్మికులకు వేతన ఒప్పందం చేయకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌లోని ఆంధ్ర కేసరి భవనంలో సంఘం విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గంగవరం పోర్టు నిర్మాణంలో అక్కడి ప్రజలు ఇళ్లు, భూములు త్యాగాలు చేశారని, నాడు వారికి పర్మినెంట్ ఉద్యోగం, వేతనం ఇస్తామని చెప్పి నేడు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పోర్టు కార్మికులపై పోలీసు పెత్తనం, బెదిరింపులు పెరుగుతున్నాయన్నారు. శనివారం ఇద్దరు కార్మికులను అకారణంగా విధుల నుంచి తొలగించడాన్ని ఖండించారు. దేశంలో అందరికీ ఒక చట్టం.. అదానీకి వేరే చట్టమా ? అని ప్రశ్నించారు. వెంటనే వేతన ఒప్పందం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జగన్ మాట్లాడుతూ గంగవరం పోర్టులో జిపిఎల్, జిపిఎస్ కార్మికులుగా 12 సంవత్సరాలకుపైగా పనిచేస్తున్న వారికి కేవలం రూ.13 వేలు నుంచి రూ.16 వేలు, ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి రూ.9700 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. పోర్టు ఏర్పడినప్పటి నుంచి కార్మికుల బేసిక్‌లో ఎటువంటి మార్పూ లేదన్నారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారని తెలిపారు. కార్మికుల హక్కుల కోసం ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలకు దిగడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, స్టీల్ జోన్ కార్యదర్శి అప్పలరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి- ఓబులదేవరచెరువు (శ్రీ సత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువు మండలంలో విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందారు. ఆదివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి మృతుని కుటుంబసభ్యుల కథనం ప్రకారం... నల్లగుట్లపల్లికి చెందిన రైతు డేరంగుల శ్రీనివాసులు (45) వరి పంట సాగు కోసం పొలానికి నీరు వదలడానికి వెళ్లారు. తన బోరు బావి వద్దగల మోటార్ స్విచ్‌ను ఆన్‌చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ గోపి సందర్శించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం పోస్టు, డోరు నెంబరు 9-229, కాపరస్తురాలు అనుమంచి వెంకట శేష రాధకృష్ణ గారి భార్య చోడవరపు సౌభాగ్య లక్ష్మీ భవాని వారి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయడ మేమనగా:-

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తో పాటు మరి కొంత ఆస్తి అయిన చేబ్రోలు గ్రామ డి.నెం.970 లో య.3.81 సెంట్లు భూమి చోడవరపు లక్ష్మీకాంతారావు గారి స్వార్జితముగా సంపాదించబడి సదరు భూమిలో య.1.00 సెంట్లు భూమి యితరులకు విక్రయించి మిగిలిన భూమిలోని నుండి సమిష్టిన య.1.50 సెంట్లు భూమి ని వారి భార్య అయిన సౌభాగ్యమ్మగారి పేరిట దఖలు దస్తావేజు.నెం.1354/1939 గా రిజిష్టరు చేయించి సదరు చోడవరపు లక్ష్మీకాంతారావు గారు మిగిలిన య.1.31 సెంట్లు భూమిని తన అవిచ్ఛన్న స్వాధీనఅనుభవాలలో అనుభవిస్తు సదరు భూమి గురించి ఎటువంటి ఏర్పాట్లు చేయకనే 1950 సం॥లో కాలం చేసినారు. అటుపిమ్మట సదరు చోడవరపు సౌభాగ్యమ్మ గారు తన జీవితకాలంలో ఒక రిజిష్టరు వీలునామా వ్రాయించి దస్తావేజు.నెం.87/1975 రుగా రిజిష్టరు చేయించి తనకి గల య.1.50 సెంట్ల భూమిని తన కుమారులైన చోడవరపు మురళికృష్ణమూర్తి మరియు శ్రీరామ మూర్తిలకు చెరి సమానముగా వ్రాసి సదరు పై తెలిపిన వీలునామాకు ఎటువంటి మార్పులు చేర్పులు చేయకనే 1981లో కాలం చేసియుంటిరి. అటుపిమ్మట చోడవరపు మురళికృష్ణమూర్తి మరియు శ్రీరామ మూర్తి గార్లకు పై తెలిపిన వీలునామ ద్వారా సంక్రమించిన య.1.50 సెంట్లు భూమిని చెరిసమానంగా పంచుకొనుటలో చోడవరపు మురళికృష్ణమూర్తి గారికి డి.నెం.970/బి లో య.0.75 సెంట్లు సంక్రమించినవి. అదేవిధంగా చోడవరపు లక్ష్మీకాంతారావు వారి మిగిలిన భూమి అయిన య.1.31 సెంట్లు భూమిని వారి తదనంతరం వారి కుమారులైన చోడవరపు మురళికృష్ణమూర్తి, కామేశ్వరరావు మరియు శ్రీరామమూర్తి లు కుటుంబ సభ్యుల సమ్మతితో, పెద్దల సమక్షంలో ఓరల్ భాగ పంపిణీ చేసుకొనుటలో చోడవరపు మురళికృష్ణమూర్తి గారికి య.0.43 సెంట్లు భూమి సంక్రమించియున్నది. తత్‌విధంగా చోడవరపు మురళికృష్ణమూర్తి గారికి సంక్రమించిన డి.నెం.970/బి లో య.0.75 సెంట్లు మరియు 0.43 సెంట్లు వెరశి య.1.18 సెంట్లు సంక్రమించి తన అవిచ్ఛన్న స్వాధీనఅనుభావలలో అనుభవించుచూ ది.24.01.2010 న ఇన్‌టస్టేట్‌గా కాలం చేసి యున్నారు. అటుపిమ్మట వారి భార్యఅయిన కృష్ణకుమారి గారు కూడ ది.17.03.2014 రున ఇన్‌టస్టేట్‌గా కాలం చేసినారు. అటుపిమ్మట వారి ఏకైక కుమారుడైన వెంకట లక్ష్మీకాంతారావు గారు అవివాహితుడిగా ది.22.05.2021న ఇన్‌టస్టేట్‌గా కాలం చేసినారు. దరిమిల మురళికృష్ణమూర్తిగారు మరియు కృష్ణకుమారి గార్ల ఏకైక కుమార్తె మరియు వెంకటలక్ష్మీకాంతారావు గారి సోదరి అయిన వారి ముఖ్య వారసురాలు అయిన చోడవరపు సౌభాగ్య లక్ష్మీ భవాని గారికి చేబ్రోలు గ్రామ డి.నెం.970/బి లో య.1.18 సెంట్లు సంక్రమించి తన అవిచ్ఛన్న స్వాధీనఅనుభావలలో అనుభవించుచున్నారు. కావున యీ ప్రకటన వెలువడిన 7 రోజులలోపు ఎవరికైన దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి దావా, తగాదా, తనఖా, పేచీ లేదా ఇతరత్రా క్లయిములు వున్న యెడల సదరు విషయమునకు సంబంధించిన పత్రములతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. అటుపిమ్మట వచ్చిన క్లయిములేమియు నా క్లయింట్లను గాని సదరు ఆస్తిని గాని బైండు చేయజాలవు అని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

ఆస్తి షెడ్యూలు గుంటూరు డి॥. చేబ్రోలు సబ్.డి॥ చేబ్రోలు గ్రామములోని డి.నెం.970/బి లోని య.1.18 సెంట్లు భూమి నకు హద్దులు. తూర్పు. వాసిరెడ్డి బ్రహ్మతేజ గారి భూమి దక్షిణం. చోడవరపు శివశంకర్ గారి భూమి పడమర. గోళ్ళముడి సీతారత్నకుమారి గారి భూమి ఉత్తరం. శరణం స్వాతి గారి భూమి.

జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్
అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు
Date : 25-06-2023

కుంజా బొజ్జి, సున్నం రాజయ్య స్ఫూర్తితో...

మోసకారి ప్రభుత్వాలను నిలదీయండి

పోలవరం పోరుకేక మహా పాదయాత్రలో వి శ్రీనివాసరావు, కె ప్రభాకర్‌రెడ్డి, ఐ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, విఆర్.పురం, కూనవరం

ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం పోరాడిన సిపిఎం ప్రజాప్రతినిధులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్య స్ఫూర్తితో పోలవరం నిర్వాసితుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. నిర్వాసితుల హక్కుల సాధనకు సిపిఎం చేపట్టిన పోలవరం పోరుకేక మహా పాదయాత్ర ఆరో రోజైన ఆదివారం విఆర్.పురం మండలంలోని పలు గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా సోములగూడెం, అడవి వెంకన్నగూడెం, సున్నంవారి గూడెం, రేఖపల్లిలో బహిరంగ సభలు జరిగాయి. ఈ సభలకు సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు అధ్యక్షత వహించారు. అడవి వెంకన్నగూడెం బహిరంగ సభలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాల్సిన కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంటోందన్నారు. నిర్వాసితులకు పునరావాసం, పరిహారం కల్పించకుండా ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.

నిర్వాసితుల పోరాటానికి సంఘీభావ వరద

పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు సంఘీభావ వరద వెల్లువెత్తుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. గతేడాది వరదలు ప్రతి ఇంటా విషాదాన్ని నింపాయన్నారు. ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన ప్రతి హామీ ఇక్కడ వారికి గుర్తుందని తెలిపారు. పోలవరం నిర్వాసితుల నిధుల కోసం మోడీని నిలదీయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోరాడితే తాము మద్దతుగా నిలుస్తామని తెలిపారు. పోలవరం నిర్వాసితుల పోరాటానికి అఖిలపక్ష పార్టీలు ఏకం కావాలన్నారు. ఇది కేవలం ఒక్క నియోజకవర్గ సమస్య అని నిర్లక్ష్యం వహిస్తే 175 నియోజకవర్గాల్లోనూ ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారని ఎదురు చూస్తున్నారని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించకుండా గోదాట్లో ముంచేసి, ఆ నీటిని ఆ ప్రాంతాలకు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. టిడిపి అధినేత చంద్రబాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పోలవరం నిర్వాసితుల సమస్యపై లేఖలు పంపించేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరికి వి.శ్రీనివాసరావు సూచించారు.

నిర్వాసితుల పోరాటానికి పిడిఎఫ్ సంపూర్ణ మద్దతు

పోలవరం నిర్వాసితుల పోరాటానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఐ.వెంకటేశ్వరరావు తెలిపారు. అడవి వెంకన్నగూడెం, సున్నం వారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పోలవరం నిర్వాసితుల గురించి శాసనమండలిలో అనేకసార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని తెలిపారు. అవకాశవాద రాజకీయ పార్టీలకు జనాగ్రహాన్ని తెలియజెప్పేందుకే పోలవరం పోరుకేక పాదయాత్ర మొదలైందన్నారు.

తుష్టివారి గూడెంలో పోలవరం పోరుకేక పాదయాత్ర

ఆదివాసీలను ముంచేసే హక్కు ఎవరిచ్చారు : ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

మూడు లక్షల మంది ఆదివాసీలను గోదావరిలో ముంచేసే హక్కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరిచ్చారని ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ప్రశ్నించారు. ఆదివాసీ చట్టాలను పోలవరం ప్రాజెక్టులో సమాధి చేయడం దారుణమన్నారు. మహా పాదయాత్రకు వస్తున్న మద్దతును చూసైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

గోదాట్లో ముంచిన వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి : మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి

పోలవరం నిర్వాసితులను గోదాట్లో ముంచిన వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు వంతల రాజేశ్వరి కోరారు. సున్నంవారి గూడెంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పారు. మున్ముందు ఈ సమస్యపై అఖిలపక్ష పార్టీలు కలిసి పనిచేయాల్సిన అవసరముందన్నారు. గత వరదలలో పోలవరం ముంపు గ్రామాల ప్రజలు పడిన ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం కనీసం బరకాలు కూడా ఇవ్వలేదని, భోజనాలకు కూడా ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు వైసిపి ఇచ్చిన హామీలేవీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. పోరుకేక మహా పాదయాత్రకు టిడిపి సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు.

పట్టిసీమ, పోలవరం విషయాల్లో తేడాలెందుకు? : సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు యలమంచిలి రవికుమార్

పోలవరం తర్వాత పట్టిసీమ ప్రాజెక్ట ప్రారంభించి, ఆ ప్రాంతంలో నిర్వాసితులకు రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇచ్చారని సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు యలమంచిలి రవికుమార్ గుర్తు చేశారు. సున్నంవారిగూడెంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట పరిధిలోని ప్రాంతంలో పట్టిసీమ కంటే సారవంతమైన భూములు ఉన్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం కేవలం నామమాత్రపు సాయాన్ని కొద్ది మందికి అందజేసి మొండిచేయి చూపుతోందని అన్నారు.

కాంటూరు లెక్కలన్నీ కాకి లెక్కలే : సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్

కాంటూరు లెక్కలన్నీ కాకి లెక్కలేనని సిపిఎం గతంలోనే చెప్పిన విషయాన్ని ఆ పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అరుణ్ గుర్తు చేశారు. సోములగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కాంటూరు లెక్కలు తప్పుల తడక అనడానికి గతేడాది వచ్చిన వరదల వల్ల తలెత్తిన నష్టమే ప్రత్యక్ష తార్కాణమన్నారు. కాఫర్ డ్యాం ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తి కాకముందే విలీన మండలాలు పూర్తిగా ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ఇక ప్రాజెక్ట పూర్తయితే జనం జల సమాధేనని ఆందోళన వ్యక్తం చేశారు.

సున్నంవారి గూడెంలో మహా పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రతి ఇంటికో మనిషి...

- పాదయాత్రకు కదిలి వస్తున్న నిర్వాసితులు
- ఆరో రోజు విఆర్.పురంలో ఉత్సాహంగా ప్రారంభం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, విఆర్.పురం, కూనవరం విలేకరులు

ఇంటికో మనిషి... ఊరుకో బండి... నినాదంతో పోలవరం పోరుకేక మహా పాదయాత్ర ముందుకు సాగుతోంది. పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాకలో ప్రారంభమైన ఈ యాత్ర ఆరో రోజైన ఆదివారం విఆర్.పురం మండలంలోని రామవరంపాడు నుంచి ఉత్సాహంగా ముందుకు కదిలింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం యాత్రకు అగ్రభాగాన నిలిచి పోలవరం నిర్వాసితులను ముందుకు నడిపించారు. ఈ యాత్రలో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. రెడ్ షర్ట్ వాలంటీర్లు రెండు వరుసల్లో నిర్వహించిన కవాతు మహా ప్రవాహాన్ని తలపించింది. ప్రజానాట్య మండలి కళాకారులు ఆలపించిన గీతాలు కొత్త ఉత్సాహం నింపాయి. రేలా పాటలకు యువత ఉప్పొంగి నృత్యం చేసింది.

ఎక్కడికక్కడ జన హారతులు

పాదయాత్ర చేరే ప్రతి గ్రామంలోనూ డప్పు కళాకారులు ముందుగా చాటింపు వేస్తున్నారు. యాత్ర ముఖ్య ఉద్దేశాన్ని తెలియజెబుతున్నారు. ఆయా గ్రామాల ప్రజలు పూలదండలతోనూ, హారతులతోనూ యాత్ర బృందానికి ఘన స్వాగతం పలుకుతున్నారు. సభలకు పెద్ద సంఖ్యలో హాజరై నాయకుల ప్రసంగాలను శ్రద్ధగా వింటున్నారు

సమస్యల వెల్లువ

గోదావరి వరదల కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను పాదయాత్ర బృందానికి పోలవరం నిర్వాసితులు విన్నవించుకుంటున్నారు. తుష్టివారిగూడెం గ్రామస్తులు తమకు భూమికి రూ.5 లక్షల పరిహారం రాలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షల హామీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డి-ఫారం పట్టాలకు, అటవీ భూమి సాగు పట్టాదారులకు పరిహారం ఇవ్వలేదని, కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబ సభ్యులకు ప్యాకేజీ, పునరావాసం చెల్లించడం లేదని పాదయాత్ర ఎదుట ప్రతిపాక గ్రామ సర్పంచి, వైసిపి మద్దతుదారు పిట్టా రామారావు వాపోయారు. పాదయాత్ర బృందానికి ఆయన స్వాగతం పలికి, గ్రామస్తుల తరుపున భూ పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గోదావరి వరదలకు ఈ ప్రాంతంలో ప్రతి కుటుంబం ముంపునకు గురవుతోందని, పోరుకేక మహా పాదయాత్రలో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

కుంజా బొజ్జి, సున్నం రాజయ్య స్మారక స్తూపాల వద్ద నివాళి

ఈ పాదయాత్రలో గ్రామగ్రామానా ప్రజలు భాగస్వాములు కావడంతో సున్నంవారి గూడేనికి చేరే నాటికి ఓ మహా ప్రభంజనంలా మారింది. అడవి వెంకన్న గూడెంలో ఆదివాసీ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి స్మారక స్తూపానికి మహా పాదయాత్ర బృందం నివాళులర్పించింది. అదే గ్రామంలోని సిపిఎం నేత బొప్పెన భీమయ్య, కుంజా లాలయ్య, లాలమ్మ స్మారక స్తూపాలకు నాయకులు నివాళులర్పించారు. సున్నంవారి గూడెంలో ఆదివాసీ పోరాట యోధులు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య స్మారక స్తూపానికి పాదయాత్ర బృందం నివాళులర్పించింది. అమరవీరుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. చిన్న మట్టపల్లి గ్రామంలో మాజీ ఎంపిపి, సిపిఎం నాయకులు కారం శిరమయ్య స్మారక స్తూపానికి పాదయాత్ర బృందం నివాళులర్పించింది.

యాత్ర సాగిందిలా..

రామవరంలో ప్రారంభమైన మహా పాదయాత్ర సోములగూడెం మీదుగా లక్ష్మీనగరం, అడవి వెంకన్నగూడెం, తుష్టివారి గూడెం, ప్రతిపాక, చింతరేగుపల్లి, కన్నాయిగూడెం మీదుగా మధ్యాహ్నానికి సున్నం వారి గూడెం చేరుకుంది. భోజన విరామం అనంతరం తిరిగి బయలుదేరింది. చిన్నమట్టపల్లి, పెద్దమట్టపల్లి, ఉమ్మడివరం, అన్నవరం మీదుగా రాత్రికి రేఖపల్లికి చేరుకుంది.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015 మరియు శాఖా కార్యాలయం: డో.నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్డు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రటన (అనుబంధం-4ఎ)(రూల్ 8(6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015 మరియు బ్రాంచి ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 నకు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "చట్టంగా" పిలువబడును) క్రింద తాకట్టుపెట్టబడినది స్థిరాస్తుల అమ్మకం. ఏదైతే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి బకాయి మొత్తాలు లను రాబట్టుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన వాటిని అమ్ము అధికారాలతో దిగువ రుణ ఖాతాలు/సదరు నం.లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన నోటీసు అనుసరించి సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తులను స్వాధీనంచేసుకున్నారు. అమ్మకం అనునది దిగువ సంతకందారుచేత వెబ్‌సైట్: https://bankauctions.in/ వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా చేపట్టబడును.

క్ర.సం.	రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/లాన్ నం.	స్వాధీనత తేది	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ తేది
1	Lan No. AP/VWD/BENZ/A000000534 1. లోన్ ఖాతా నం. ఎపి/విడబ్ల్యుడి/బిఇఎన్‌జడ్/ఎ00000534. 1. శ్రీ మణి ప్రసాద్ కోడె, తండ్రి హనుమంత రావు (రుణగ్రహీత), 2. శ్రీ స్వాతి కోడె, భర్త మణి ప్రసాద్ కోడె, (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం.7-119, కావూరు, చిలకలూరిపేట, పురుషోత్తం పట్నం, గుంటూరు జిల్లా, ఏ.పి.-522611.	24.11.2022, రూ.42,03,361/- (రూపాయలు నలభై రెండు లక్షల మూడు వేల మూడు వందల అరవై ఒకటి మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	పాసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, ఎ.పి.-522611 పరిధిల్లో డోర్ నం.790/జె3బి1ఎ లో డోర్ నం.31-253/6సి, అసెస్మెంట్ నం. 1020023952 గల ల్యాండ్ యొక్క 175.78చ.గ.ల విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో ల్యాండ్& ఆర్ సి సి భవనము మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు- వాగు పోరంబోకు, పడమర: ఎక్షుక్యూంట్ ఆస్తి, దక్షిణం: బజారు, ఉత్తరం: ఎస్. కోటేశ్వర రావుకు చెందిన ఆస్తి.	15-02-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ. 44,17,369/-	Rs. 39,04,198/- ధరావత్తు (ఇఎండి) రూ. 3,90,420/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ534, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
2	Lan No. AP/VWD/BENZ/A000000539 & AP/VWD/VJDA/A000000205 1. శ్రీ జానకి రాము గుమ్మ, తండ్రి చలమయ్య, (రుణగ్రహీత), 2. శ్రీభాగ్యశ్రీ గుమ్మ, భర్త శ్రీ జానకిరాము గుమ్మ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం.37-35, యాదవుల స్ట్రీట్, పురుషోత్తమ పట్నం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఏ.పి.-522616.	30.11.2022, రూ.41,73,977/- (రూపాయలు నలభై ఒక లక్షల డెబ్బై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	పాసుమర్రు గ్రామం, చిలకలూరిపేట మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా, ఎస్ఆర్‌ఓ చిలకలూరిపేట, పరిధిల్లో డోర్ నం.790/జె3బి1ఎ లో డోర్ నం.31-253/6బి, అసెస్మెంట్ నం. 1020023951 గల ల్యాండ్ యొక్క 175.12చ.గ.ల విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో ల్యాండ్& ఆర్ సి సి భవనము మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు- ఎక్షిక్యూంట్ ఆస్తి (తన్నీరు శ్రీనివాస రావు), పడమర: ఎస్‌కె మహబూబ్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: బజారు, ఉత్తరం: ఎస్. కోటేశ్వర రావుకు చెందిన సైటు.	15-02-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.42,87,009/-	Rs. 38,85,158/- ధరావత్తు (ఇఎండి) రూ. 3,88,516/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ539, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
3	Lan No. AP/VWD/BENZ/A000000154 1. శ్రీ నహెమ్య విరుపక్షం, తండ్రి శ్రీ విరుపక్షం రామ్ మూర్తి (రుణగ్రహీత), 2. శ్రీమతి నస్రీన్ విరుపక్షం, భర్త నాహెమ్య విరుపక్షం (సహ-రుణగ్రహీత): ఇరువురి నివాసం: డోర్ నం.6/77, ముదినెపల్లి, గుడివాడ రోడ్, కృష్ణా జిల్లా, ఎ.పి.-521325.	30.11.2022, రూ.42,71,805/- (రూపాయలు నలభై రెండు లక్షల డెబ్బై ఒక వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	కృష్ణా జిల్లా, విజయవాడ (ఈస్ట్), ఎస్.ఆర్.ఒ. గునడాలా పరిధిల్లో నిదమనూరు గ్రామం& గ్రా.పం.లో గల ఆర్.ఎస్.నం.190/10, డోర్ నం.7-145 దగ్గర, ఫ్లాట్ నం.1 లో దానిపై "నాగసాయి రెసిడెన్సీ" పేరు& స్టైల్ క్రింద నిర్మించిన ఏదైతే గ్రూప్ హౌసింగ్‌లో 209.4చ.గ.లు లేదా 175.0చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో 26.0చ.గ.లు లేదా 21.73చ.మీ.లు మరియు సరిహద్దులు: తూర్పు: బత్తుల కోటేశ్వర రావు ఆస్తి, దక్షిణం: యెర్రు బేబి సరోజిని ఆస్తి, పడమర: కొండేటి హరిబాబు& ఇతరుల ద్వారా పంచాయత్ కు గిఫ్ట్‌గా దారి సైటు, ఉత్తరం: షేక్ రహమాన్ ఆస్తి, షెడ్యూలు-2: పై షెడ్యూలులో వసతులు అన్ని ఇతర ఉమ్మడి ఈసిమెంట్ హక్కులతోపాటు 90చ.అ.ల ఉమ్మడి ఏరియా& 80చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతోపాటు 645చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో "నాగసాయి రెసిడెన్సీ"లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.1. సరిహద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నం.2.	24-02-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.45,03,494/-	Rs. 24,38,400/- ధరావత్తు (ఇఎండి) రూ. 2,43,840/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ154, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
4	Lan No. AP/VWD/BENZ/A000000224 & AP/VWD/BENZ/A000000594 1. శ్రీమతి సాయి కుమారి వెనెగల్ల, భర్త వెనెగల్ల సూరి బాబు (రుణగ్రహీత), 2. శ్రీ వెనెగల్ల సూరి బాబు, తండ్రి వెనెగల్ల వేంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: 26-34-33/12, అగ్రహారం 9వ లేన్ వద్ద, గుంటూరు కలెక్టరేట్ అర్బన్, గుంటూరు, విజయవాడ, ఎ.పి.-522004.	07.07.2022, రూ.27,27,659/- (రూపాయలు ఇరువై ఏడు లక్షల ఇరువై ఏడు వేల ఆరు వందల యాభై తొమ్మిది మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	నంది వెలుగు గ్రామం& గ్రామపంచాయతి, దుగ్గిరాల సబ్-డివిజన్, ఎస్ఆర్‌ఓ దుగ్గిరాల, గుంటూరు జిల్లా, ఆం.ప్ర. లో గల డివిజన్ నం.13లో జాయింట్ ఈసిమెంటరీ హక్కులు మరియు సదుపాయాలతో, వాటర్ ట్యాప్ కనెక్షన్, మెట్లు మొ॥వాటితో ఉమ్మడి ఏరియాతో కలిపి 1525.0చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో 3వ అంతస్తులోని ఫ్లాట్ నం.302లో "రాధ రెసిడెన్సీ" పేరు& స్టైల్ క్రింద నిర్మించిన ఏదైతే అపార్టుమెంట్ లో 1849.0చ.గ.లు లేదా 1545.94చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నిర్మించిన 75.70చ.గ.లు లేదా 63.29చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని& సూచించని ఉమ్మడి హక్కులు మరియు సరిహద్దులు: షెడ్యూలు"ఎ": పూర్తి ల్యాండ్ కొరకు: తూర్పు: కట్ట గంగాధర్ తిలక్ కు చెందిన ల్యాండ్, దక్షిణం: హనుమాన్‌పాలెంకు పోవు రోడ్డు, పడమర: అరిశెట్టి వెంకట్ రావుకు చెందిన ల్యాండ్, ఉత్తరం: ఆరిశెట్టి రాధారాణికి చెందిన మిగతా ల్యాండ్. ఐటెం నం.2: "బి"షెడ్యూలు- ఫ్లాట్‌కు సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఒపెన్ టు స్కై.	12-11-2022 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.31,06,697/-	Rs. 31,72,000/- ధరావత్తు (ఇఎండి) రూ. 3,17,200/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ224, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
5	Lan No. AP/VWD/NRST/A000000026 1. శ్రీ చంబాని శివ కుమార్, తండ్రి బుచ్చిబాబు (రుణగ్రహీత), 2. శ్రీమతి చంబాని వాన కుమారి, భర్త చంబాని బుచ్చిబాబు (సహ-రుణగ్రహీత): ఇరువురి నివాసం: డోర్ నం. 11-227/1, వాటర్ ట్యాంక్ దగ్గర, యెర్రబాలెం, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఎ.పి.-522503.	14.10.2021, రూ.38,06,404/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల ఆరు వేల నాలుగు వందల నాలుగు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	గుంటూరు జిల్లా, ఎస్ఆర్‌ఓ మంగళగిరి పరిధిల్లో మంగళగిరి మండలం, నావులూరు గ్రామం& గ్రామపంచాయతిలో గల డోర్ నం.10-333 దగ్గర, డోర్ నం.768/8 లో పడమర వైపున ప్లాట్ నం.57 గల 397.0చ.గ.లకుగాను 105.0చ.గ.లు లేదా 88.62చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ భవనము. మరియు సరిహద్దులు: తూర్పు: ఆకుల ఉమా మహేశ్వర రావు, కొప్పుల మాధవి ఆస్తి-48.0అ.లు, పడమర: ఇతరులకు చెందిన ప్లాట్ నం.64, 44-0అ.లు, ఉత్తరం: 30.0అ.ల వెడల్పు జాయింట్ రోడ్డు 21.6అ.లు, దక్షిణం: నిమ్మగడ్డ అనంత రాజ్యలక్ష్మికి చెందిన ప్లాట్ నం.56, 20.0అ.లు.	28-04-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.45,40,905/-	Rs. 29,70,704/- ధరావత్తు (ఇఎండి) రూ. 2,97,070/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ026, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
6	Lan No. AP/VWD/BENZ/A000000232 & AP/VWD/VJDA/A000000286 1. శ్రీ కందికట్ల స్వర్ణ లత, భర్త శ్రీ విజయ్ కుమార్ (రుణగ్రహీత). 2. శ్రీ కందికట్ల విజయ్ కుమార్ (మరణించారు), తండ్రి సుందరరావు (సహ-రుణగ్రహీత): ఇరువురి నివాసం: డోర్ నం: 61-8/5-13సి, పోలీస్ కాలనీ, కృష్ణ లంక, కోటి నగర్, 5వ లైన్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-520013.	18.08.2020, రూ.24,37,709/- (రూపాయలు ఇరువై నాలుగు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల తొమ్మిది మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ఎస్ఆర్‌ఒ పటమట పరిధిల్లోని కృష్ణా జిల్లా, విజయవాడ, పెనమలూరు మండలం, కానూరు గ్రామం& గ్రామపంచాయతి వద్దగల పాత ఆర్.ఎస్.నం.122/1 మరియు కొత్త ఆర్.ఎస్.నం.122/1సి లో 32చ.గ.ల విడదీయలేని& సూచించని భాగంతో "గణేష్ రెసిడెన్సీ"గా పేరుగల భవనము యొక్క 2వ అంతస్తులో ఫ్లింత్ ఏరియా 600చ.అ.ల విస్తీర్ణంతో ఫ్లాట్ నం. ఎస్ఎఫ్-1 మొత్తం మరియు సరిహద్దులు: సైటు సరిహద్దులు: షెడ్యూలు-ఎ: తూర్పు: 33అ.ల వెడల్పు పంచాయత్ రోడ్డు, దక్షిణం: పి. సత్యానందంకు చెందిన ఆస్తి, పడమర: అట్లూరి రామచంద్ర రావు& ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం: పి. రాధాకృష్ణకు చెందిన ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి కారిడార్& మెట్లు, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఒపెన్ టు స్కై.	29-04-2023. తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.32,99,683/-	Rs. 23,00,000/- ధరావత్తు (ఇఎండి) రూ. 2,30,000/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ232, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
7	Lan No. AP/VWD/BENZ/A000000051 1. శ్రీమతి రజని కరక్కాయల, భర్త శ్రీ చంద్ర శేఖర్ కరక్కాయల (రుణగ్రహీత), 2. శ్రీ చంద్రశేఖర్ కరక్కాయల, తండ్రి కృష్ణా రావు (సహ-రుణగ్రహీత),: ఇరువురి నివాసం: డోర్ నం.74-6/7-1/2, ప్లాట్ నం.334, గ్రౌండ్ ఫ్లోర్, అయ్యప్పనగర్, నేతాజి రోడ్, కనకదుర్గ అపార్టుమెంట్ ప్రక్కన, పటమట, విజయవాడ, ఎపి-520007.	30.11.2022, రూ.51,73,031/- (రూపాయలు యాభై ఒక లక్షల డెబ్బై మూడు వేల ముప్పై ఒకటి మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	కృష్ణా జిల్లా, ఎస్ఆర్‌ఒ పటమట పరిధిల్లో 70చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 160చ.అ.ల ఉమ్మడి ఏరియా మరియు 920చ.అ.ల ఫ్లింత్ ఏరియా యొక్క 280చ.గ.లు (విడదీయలేని స్థలభాగం)నకుగాను 36చ.గ.లు, కృష్ణా జిల్లా, విజయవాడ, ఎస్ఆర్‌ఒ పటమట, కానూరు గ్రామం& గ్రామ పంచాయతి, ఆర్ఎస్ నం.185, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, ఫ్లాట్ నం. ఎస్ఎఫ్-1, డోర్ నం.18-369 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **షెడ్యూలు-1:** తూర్పు: వీరమచానెని దుర్గ శివ రామ ప్రసాద్ ఆస్తి, దక్షిణం: కోనేరు లక్ష్మి అన్నపూర్ణ ఆస్తి, పడమర: కాంచర్ల వెంకట సుబ్బారావు ఆస్తి, ఉత్తరం: 33అ.ల వెడల్పు పంచాయతి రోడ్డు.	24-02-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.54,92,232/-	Rs. 32,83,200/- ధరావత్తు (ఇఎండి) రూ. 3,28,320/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ051, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
8	Lan No. AP/VWD/BENZ/A000000395 & AP/VWD/VJDA/A000000289 1. శ్రీమతి స్వర్ణలత కందికట్ల, భర్త శ్రీ విజయ్ కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ విజయ్ కుమార్ కందికట్ల (మరణించారు), తండ్రి సుందర రావు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం: 61-8/5-13సి, పోలీస్ కాలనీ, కృష్ణ లంక, కోటి నగర్, 5వ లైన్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-520013.	31.12.2022, రూ.38,97,027/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల తొంబై ఏడు వేల ఇరువై ఏడు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	కృష్ణా జిల్లా, విజయవాడ, పటమట పరిధిల్లో 80చ.అ.ల కార్ పార్కింగ్ మరియు 150చ.అ.ల ఉమ్మడి ఏరియా, 600చ.అ.ల ఫ్లింత్ ఏరియా యొక్క (విడదీయలేని ల్యాండ్)నకుగాను 32చ.గ.లుకుగాను 196.66చ.గ.లు లేదా 164.42చ.మీ.ల విస్తీర్ణంతో కృష్ణా జిల్లా, విజయవాడ, ఎస్ఆర్‌ఒ పటమట, పెనమలూరు మండలం, కానూరు గ్రామం& గ్రా.పం. వద్ద గణేష్ రెసిడెన్సీ, 2వ అంతస్తు, ఫ్లాట్ నం. ఎస్ఎఫ్-2, ఆర్.ఎస్.నం.122/1సికి పర్యాయంగా ఆర్.ఎస్.నం.122/1 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం, డోర్ నం.3-58 సైటు సరిహద్దులు: **షెడ్యూలు-ఎ:** తూర్పు: 33అ.ల వెడల్పు పంచాయతి రోడ్, దక్షిణం: పి. సత్యానందం ఆస్తి, పడమర: అట్లూరి రామచంద్రారావుచే ఇతరులకు విక్రయించిన ఆస్తి, ఉత్తరం: పోతన రాధాకృష్ణ ఆస్తి. **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి కారిడార్& మెట్లు.	17-03-2023. తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.40,15,627/-	Rs. 25,36,800/- ధరావత్తు (ఇఎండి) రూ. 2,53,680/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ395, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
9	Lan No. AP/VWD/BENZ/A000000015 & AP/VWD/VJDA/A000000287 1. శ్రీ వెంకట సుబ్రమణ్యం వల్లూరు, తండ్రి వెంకట రామయ్య వల్లూరు (రుణగ్రహీత), 2. శ్రీమతి లక్ష్మి వల్లూరు, భర్త వెంకట సుబ్రమణ్యం వల్లూరు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం.15/12, రజకపేట, నూజివీడు, కృష్ణా జిల్లా, ఎపి-521201.	23.08.2021, రూ.21,89,220/- (రూపాయలు ఇరువై ఒక లక్షల ఎనభై తొమ్మిది వేల రెండు వందల ఇరువై మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	ఎస్ఆర్‌ఓ నూజివీడు, ఆం.ప్ర. పరిధిల్లో కృష్ణా జిల్లా, నూజివీడు మున్సిపాలిటీ పరిధిల్లో రజకపేట, పాత పేట, నూజివీడు వద్ద 133.3చ.గ.ల విస్తీర్ణంతో ఆర్.ఎస్.నం.463/2, డోర్ నం.15-12 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: 1. తూర్పు: మున్సిపల్ రోడ్డు, 2.పడమర: పిల్లి శోభాంచలం ఆస్తి, 3. ఉత్తరం: మోతె వేంకటేశ్వర రావు ఆస్తి, 4. దక్షిణం: పిల్లి శోభాంచలం ఆస్తి.	20-05-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.21,88,299/-	Rs. 19,63,827/- ధరావత్తు (ఇఎండి) రూ. 1,96,382/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడిబిఇఎన్‌జడ్ఎ015, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
10	Lan No. AP/VWD/VJDA/A000000023 1. శ్రీ యోగేష్ కుమార్ అవాస్తి, తండ్రి శ్రీ విజయ్ కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ విజయ్ కుమార్ అవస్తి, తండ్రి లభాశంకర్ (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం.24-10-25, రాయి బహదూర్ బిల్డింగ్, ఆర్. అగ్రహారం, గుంటూరు జిల్లా, అర్బన్ గుంటూరు, ఎపి-522003.	30.11.2022, రూ.89,12,612/- (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షల పన్నెండు వేల ఆరు వందల పన్నెండు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	గుంటూరు జిల్లా, త్రిపురమల్లు స్ట్రీట్, బ్లాక్ నం.4 లో గల టౌన్ సర్వే నం.381, పాత అసెస్మెంట్ నం. 22453, ప్రస్తుత అసెస్మెంట్ నం. 1021078411, డోర్ నం. 16-19-71 గల 120.0చ.గ.లు (62చ.గ.లు + 58చ.గ.లు) లేదా 100.33చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ + పై రెండు అంతస్తులుతో ఆర్‌సిసి రూఫ్డ్ భవనము మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు- మున్సిపల్ కార్పొరేషన్ గల్లి బజార్, దక్షిణం- గల్లిబజార్, పడమర- జి. వెంకట రత్నం గోడ, ఉత్తరం- టి. వెంకట రమణమ్మ ఆస్తి.	24-02-2023 తేది: 15.06.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.94,39,093/-	Rs. 55,24,416/- ధరావత్తు (ఇఎండి) రూ. 5,52,442/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడివిడిఎఎ023, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					
11	Lan No. AP/VWD/VJDA/A000000164 1. శ్రీమతి జయ భారతి ఇంటూరు, భర్త బాల గంగాధర రావు ఇంటూరు (రుణగ్రహీత), 2. శ్రీ బాల గంగాధర రావు ఇంటూరు, తండ్రి సాంబశివ రావు (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: డోర్ నం.7-90, అమృతలూరు, గుంటూరు, ఎపి-522325.	22.08.2022, రూ.52,60,952/- (రూపాయలు యాభై రెండు లక్షల అరవై వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే) బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/-	అన్ని ఈసిమెంట్ హక్కులతోపాటు గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం& గ్రామపంచాయతిలోగల సబ్-డివిజన్ ఆర్ఎస్ నం.48/1బి, ఆర్ఎస్ నం.48/1లో అసెస్మెంట్ నం.280, డోర్ నం.1-280 గల ఎల్.పి.నం.46/2018/జిఎన్‌టి, ప్లాట్ నం.49 లో 167చ.గ.ల ల్యాండ్ విస్తీర్ణంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనము మరియు ల్యాండ్ మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: చెరుకూరి శ్రీనివాస రావు ఆస్తి-30.0అ.లు, పడమర: ప్లాట్ నం.40-30అ.లు, దక్షిణం: ప్లాట్ నం.48-50అ.లు, ఉత్తరం: ప్లాట్ నం.50-50అ.లు.	12-11-2022 తేది: 20.04.2023 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.58,19,500/-	Rs. 41,33,120/- ధరావత్తు (ఇఎండి) రూ. 4,13,312/-	19-July-2023 1100 hrs -1400 hrs ధరావత్తుకు చివరి తేది 26 జులై 2023న సా.5గం.లు వరకు ఇ-వేలం తేది/సమయం 28 జులై 2023న 1100గం.ల నుండి 1300గం.లు వరకు
	చెల్లింపు విధానం: చెల్లింపులన్నీ కూడా హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున విజయవాడ వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చేయవలెను, ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి: ఎ) ఖాతాదారు పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంకు పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నం: హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌టిడిఎపివిడబ్ల్యుడివిజెడిఎఎ164, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0004989.					

ఆన్‌లైన్ ఇ-వేలం యొక్క నియమాలు& నిబంధనలు: 1. ఆస్తి అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అట్టి అమ్మకం ఏలాంటి వ్యారంటీలు& ఇండెమినిటీస్‌లుకుండా నిర్వహించడుతుంది. 2. ఆస్తి/అసెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం& కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం& కొలతలు మారవచ్చును. 3. ఇ-వేలం అమ్మకం ప్రకటన అనునది సర్వజనులు వారి బిడ్స్‌ను దాఖలుచేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్‌చేత జారీచేయబడినది మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని కమిట్‌మెంట్ లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డరుదారులుకు సలహా ఇవ్వడమేమనగా, బిడ్స్ దాఖలుచేయుటకు ముందుగానే ఆస్తికి సంబంధించిన టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఆస్తి పై విచారణలు/ ఏవేని డిలిగెన్స్‌ను స్వంతంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలుచేయవలెను. 4. వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా వెబ్‌సైట్ https://bankauctions.in ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్. 4 క్లోజర్, ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం యొక్క అన్ని ఏర్పాట్లును నిర్వహిస్తున్నారో వారు వేలం నిర్వహించడుతుంది. 5. బిడ్డరుదారులు వారు ఉన్న చోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనువచ్చును. ఇంటర్నెట్ సదుపాయంను తమంతటతాముగానే బిడ్డరుదారు సమకూర్చుకోవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్, పవర్ ఫెయిలూర్ మొ॥వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6. వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు, సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజర్, 605ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038 (సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ. జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం.8142000064, ఇమెయిల్: prakash@bankauctions.in, ఇమెయిల్: info@bankauctions.in ను సంప్రదంచవచ్చును. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://bankauctions.in వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరబడుచున్నది అదే విదంగా ముందుగానే వారి యూజర్ ఐడి& పాస్‌వర్డ్‌ను పొందవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్ నుండి స్వీకరించిన వెంటనే పాస్‌వర్డ్‌ను మార్చుకోవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది. 7. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు (ఇఎండి) రిజర్వు ధరలో 10%గా (పై పేర్కొన్నట్లుగా)ను ఆసక్తిగల బిడ్డరుదారులు **26.07.2023**న లేదా ముందుగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్టు/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. 8. ఆసక్తిగల బిడ్డరుదారులు బిడ్డు ఫారం (ఫార్మేటు https://bankauctions.in పై లభిస్తుంది) డిమాండు డ్రాఫ్టుతోపాటు సీల్డు కవరులో **అధీకత అధికారి, హెచ్‌హెచ్‌ఎఫ్ ఆఫీసు, నం.54-20-10/1ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర.-520008 వద్ద 26.07.2023**న సా॥05:00గం.లలోగా దాఖలుచేయవలెను. పై పేర్కొన్నట్లుగా "ఆస్తి కొరకు రుణ ఖాతా నం.లో ఇవేలం అమ్మకం లో పాల్గొనుట కొరకు బిడ్స్"గా వ్రాసిన వారి బిడ్స్‌ను సీల్డు కవరులో పెద్ద అక్షరాలలో వ్రాసి దాఖలుచేయవలెను. 9. ధరావత్తుతో బిడ్డు దాఖలుచేయుటకు చివరి తేది ముగిసిన తరువాత, అధీకృత అధికారి అతనిచే స్వీకరించబడిన బిడ్డును పరిశీలించి మరియు అర్హతగల బిడుల వివరాలను ఆమోదిస్తారు (ఎవరైతే వారి బిడ్స్‌పై పైన రిజర్వు ధర& సూచించిన ధరావత్తుతో సెక్యూర్డ్ క్రెడిటర్‌కు) సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్. 4 క్లోజర్ అనుమతిస్తారు వారు మాత్రమే ఇ-వేలం అమ్మకపు ప్రకటనలో ఇవ్వబడిన తేది మరియు సమయమున ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్/వేలం ప్రక్రియల్లో పాల్గొనవలసి ఉంటుంది. 10. అర్హతగ బిడ్డరుదారులచే ఇంటర్‌సే బిడ్డింగ్ ద్వారా గరిష్ట ధర కోట్‌చేసిన అర్హత గల బిడ్డర్లు నుండి ఇంటర్ సె బిడ్డింగ్ ప్రక్రియ కొనుసాగునప్పుడు ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది. అనగా., ఇ-వేలం సమయం ముగింపు చివరి క్షణాల్లో బిడ్‌వేయబడినచో ప్రతి సారి 10 నిమిషాలు పొడిగింపు ఉంటుంది. 11. ఒకసారి వేసిన తరువాత బిడ్‌ను మార్చుకోలేరు లేదా ఉపసంహరించుకోలేరు. అన్ని బిడ్స్ బిడ్డరుకు యూజర్ ఐడి ఇవ్వబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, గరిష్ట బిడ్డరుదారుగా వారిచే కోట్‌చేయబడిన బిడ్ తుది మొత్తాలను ఇ-మెయిల్ ద్వారా బిడ్డరుదారుకు మరియు అధీకృత అధికారు, ఎం. రామకృష్ణ మూర్తి (సిఎల్ఎం), బ్రాంచ్ ఆఫీసు నం.డోర్ నం.54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంకు ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520008 వారికి కూడా తెలియజేయబడుతుంది మరియు గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటన పొందుట కొరకు సర్వీస్ ప్రొవైడర్‌తో ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనవలెను. 13. గెలుపొందిన బిడ్డరు వెంటనే అదే రోజున బిడ్ మొత్తాలు (ధరావత్తుతో కలిపి) 25%ను డిపాజిట్‌చేయవలెను, మిగతా మొత్తాలను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి/పే ఆర్డర్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/చెక్కు ద్వారా అమ్మకం తేదీ నుండి 15 రోజుల్లోగా మిగతా 75%ను డిపాజిట్‌చేయవలెను. 14. గెలుపొందిన బిడ్డరుదారు/వేలం కొనుగోలుదారుచే నిర్ణయించిన 15 రోజుల్లోగా చెల్లింపులుచేయుటలో విఫలం చెందినచో, అమ్మకం రద్దుచేయబడుతుంది మరియు ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాలు (ధరావత్తుతో కలిపి) జప్తుచేయబడుతుంది మరియు ఆస్తి తిరిగి విక్రయించబడుతుంది. 15. గెలుపొందిన బిడ్డరుదారు, అధీకృత అధికారికి బిడ్ మొత్తాలలో మిగతా మొత్తాన్ని ఎప్పటి వరకు చెల్లిస్తారో వ్రాతపూర్వకంగా వ్రాసి ఇవ్వవలసి ఉంటుంది. 16. గెలుపొందిన బిడ్డరుదారు టిడిఎస్ (అమ్మకపు ప్రక్రియలకుగాను)నకుగాను అమ్మకం ధరలో 1% చెల్లించవలెను, ఆఫర్ ఆమోదించబడిన 15 పనిదినముల్లోగా లేదా అట్టి పొడిగింపు రోజుల్లోగా ధరావత్తు అధీకృత అధికారిచే సర్దుబాటుచేయబడుతుంది. విఫలం చెందినచో, ధరావత్తు జప్తుచేయబడుతుంది. 17. మున్సిపల్/పంచాయత్ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏవేని ఉన్న) మరియు ఏవేని ఇతర బకాయిలును అమ్మకం సర్టిఫికేట్ జారీచేయుటకు ముందే గెలుపొందిన బిడ్డరుదారుచే చెల్లిచవలసి ఉంటుంది. 18. గెలుపొందిన బిడ్డరుదారు పేరున మాత్రమే అమ్మకం సర్టిఫికేట్ జారీచేయబడుతుంది వారి పూర్తి కొన్న ధర/బిడ్ మొత్తం డిపాజిట్‌చేసిన వారుగా ఉంటారు మరియు వారు అవసరమైన రుజువులు అన్ని పన్నులు/చార్జీలుకు సంబంధించి రుజువులు దాఖలుచేయాల్సి ఉంటుంది. 19. వేలం కొనుగోలు ద్వారా కన్వీయెన్స్, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు ఇతర ఇన్సిడెంటల్ చార్జీలును భరించవలసి ఉంటుంది. 20. అధీకృత అధికారి ఏవేని కారణాలు చూపకుండానే ఇ-వేలం అమ్మకం ప్రక్రియలను వాయిదావేయుట/రద్దుచేయవచ్చును. ఇ-వేలం అమ్మకం షెడ్యూలు వాయిదా పడిన విషయంలో తరువాతి రోజున అమ్మకం షెడ్యూలు తేది నుండి 30 రోజుల ముందుగా, దీనిని సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ పై ఉంచబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయమే తుది నిర్ణయం, దానికి అందరు కట్టుబడియుండవలెను మరియు ప్రశ్నించటానికి వీలు ఉండదు. 22. బిడ్డరుదారులందరు వారిచే ఇ-వేలం అమ్మకం యొక్క నియమ& నిబంధనలలను క్షుణ్ణంగా చదివి మరియు అర్థంచేసుకొని బిడ్స్ దాఖలుచేయవలెను. 23. **తదుపరి వివరాలు మరియు సందేహాలు కొరకు, సంప్రదించండి: అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎం. రామకృష్ణ మూర్తి (సిఎల్ఎం) మొబైల్ నం.9515154512.** 24. పై పేర్కొన్న తేదీ/ప్రదేశంలో వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులుకు ఇది 30(ముప్పై) రోజుల ముందస్తు ప్రకటనగా భావించవలెను. **ప్రత్యేక సూచనలు/హెచ్చరికలు: బిడ్డరుదారులు వారంతట వారుగా చివరి క్షణాల్లో బిడ్ వేయుటను నివారించండి. అట్టి విషయాలలో బిడ్డరు చే ఏవేని లాప్స్/ఫెయిలూర్ (ఇంటర్నెట్ ఫెయిలూర్, పవర్ ఫెయిలూర్ మొ॥)వంటికి సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. అట్టి విషయాలలో వారే స్వంతంగా ఏర్పాట్లు చేసుకోవలెను. అట్టి విషయంలో బిడ్డరుదారులను కోరునది ఏమనగా, బ్యాక్-అప్ పవర్ సప్లైగా ఏర్పాట్లను చేసుకొని గెలుపొందిన బిడ్డరుదారుగా పాల్గొవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.**

ప్రదేశం: విజయవాడ, తేది: 26.06.2023

అధీకృత అధికారి- ఎం. రామకృష్ణ మూర్తి (సిఎల్ఎం), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

అక్షరం

అన్యాయానికి గురయ్యే ప్రజల తరపున ఒక గొంతై నిలబడడమే ఏ కవికైనా, రచయితకైనా కీలకమైన కర్తవ్యం. అలాంటి బాధ్యతతతో ఈ వారం సాహిత్య పేజీని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల అక్షర స్వరంగా అందిస్తున్నాం. పోలవరం, తోటపల్లి తదితర ప్రాజెక్టు నిర్వాసితుల బాధలను, గాధలను వివరించే, వినిపించే రచనలు గతంలో ఎన్నో వచ్చాయి. 2006లో ఖమ్మం జిల్లా సాహితీ స్రవంతి, ఇతర సంస్థల ఆధ్వర్యాన కవులు, రచయితలు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, నిర్వాసితుల సమస్యలను స్వయంగా విని, కవితలూ, కథలూ వెలువరించారు. 'జీవన్మరణం' అనే రచనల సంకలనం, 'ముంపు' పేరిట విద్యాసాగర్ దీర్ఘ కవిత ఆదివాసీల అంతరంగాన్ని సాహిత్య ప్రపంచానికి బలంగా వినిపించాయి. అయితే, ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పోలవరం నిర్వాసితుల గోడును గోదారికి వదిలేసి, త్యాగజీవుల పట్ల అత్యంత అమానవీయంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సాగుతున్న పోలవరం పోరుకేక పాదయాత్రకు ఇది అక్షర సంఘీభావం. ఆలోచనాపరులైన కవులూ, రచయతల నుంచి ఇలాంటి ప్రయత్నం మరింత జరగాలి! నిర్వాసితుల గొంతును అన్నిచోట్లా బలంగా వినిపించటానికి తమ వంతు ప్రయత్నం నిరంతరంగా చేయాలి.

– ఎడిటర్.

కోల్పోయినోళ్ల కథ

అది చీపురుపల్లి రైల్వే స్టేషన్. కోలాహలంగా ఉంది. ఆవరణంతా కిక్కిరిసిన బస్తాలా జనంతో నిండి ఉంది. చెన్నై–హౌరా మెయిల్ కోసమని కొట్టిశ లక్ష్మింపేట వాసులు ఎదురుచూస్తున్నారు. బతుకు తెరువు నిమిత్తం కుటుంబాలకు కుటుంబాలు పట్టణాలకు తరలిపోతున్నాయి. కొంతమంది చదువుకుంటున్న పిల్లలను తమ ముసలి తల్లిదండ్రుల వద్ద ఉంచేసి, భార్యాభర్తలు ఇరువురూ దుఃఖం దిగమింగుకొని వలస పోతున్న సందర్భమది. రైలు రాగానే నారన్నాయుడు, చిన్నమ్మి దంపతులు గబగబా జనరల్ కంపార్ట్మెంట్ లోకి దూసుకుపోయారు. బోగీ నిండు గర్భిణీలా ఉంది. అయినా ప్రయాణికులు స్టేషన్ స్టేషన్‌కీ ఎక్కుతూ దిగుతూనే ఉన్నారు. నారన్నాయుడు ఎలాగో ఒకలాగా పైనున్న లగేజీ పక్కన చిన్న చోటు చూసుకొని పైకి ఎక్కేసాడు. చిన్నమ్మి దగ్గర లగేజీ తీసుకొని తన పక్కనే పెట్టేడు. వాల్తేరు వరకు చిన్నమ్మి నిలబడే ఉంది. అక్కడకు రాగానే సీటు దొరకడంతో హమ్మయ్యని ఊపిరి పీల్చుకొని కూర్చుంది.

రైలులో కొట్టిశ లక్ష్మింపేట కుటుంబాలు ఓ ముప్పై దాకా ఉన్నాయి. వారంతా ట్రైన్ ఎక్కడంతో కంపార్ట్మెంట్‌లో మరింత అలజడి రేగింది. అందరూ మాటలే మాటలు. ఏటి మన బతుకులు ఇలా అయ్యాయని? ఒకప్పుడు ఏడాదికి రెండు పంటలు పండే పంట పొలాలతో మన ఊళ్లు కళకళలాడేవి. ఇప్పుడు మాత్రం మన బతుకులు 'గోచీకి ఎక్కువ గుండారికి తక్కువగా' ఉన్నాయి. నాయకులంతా బంటులయ్యారు. కూలీలంతా కష్టాల్లో కూరుకున్నారు. ఒకరి కష్టం ఒకరు చెప్పుకోలేని స్థితి. ఒకర్ని ఒకరు ఓదార్చలేని పరిస్థితి. అందరి బతుకులు ఇలానే ఉన్నాయని వాళ్లు వాపోతున్నారు.

ఇంతలో ట్రైన్ రాజమండ్రి రైల్వే స్టేషన్ కి చేరింది. రైలు దిగేవాళ్లు దిగగానే ఎక్కేవాళ్ళు ఎక్కారు. ఒక్కసారిగా ఓ ఇరవై కుటుంబాలు బోగీలోకి ప్రవేశించాయి. వాళ్లంతా ఎలాగో ఒకలాగా సీట్లు ఇరుకిరుకుగా సరిపెట్టుకొని కూర్చున్నారు. కాసేపటికి ఒకరితో ఒకరు మాట్లాడడం మొదలెట్టారు. మీదేవూరు అంటే? మీదేవూరు? అని. మామంతా సికాకులమోల్లమని కొట్టిశ లక్ష్మింపేటోళ్లు అనగానే, మేమంతా గోదారోళ్ళమండీ! అని మిగతావారు అన్నారు. ఓహో! మీరు చెన్నైయేనా? అంటే, మేమూ చెన్నైనే అని చెప్పారు. ఇంతలో నారన్నాయుడు తన పక్కన కూర్చున్న వారిని మీ పేరు, మీ ఊరేటని అడిగాడు.

"ఆ..అండీ నా పేరు వెంకాయమ్మ. ఇదిగోండి ఈయన మావారు. ఈయన పేరు బుల్లబ్బాయి" అని చెప్పింది.

అంతలో నారన్నాయుడు "ఔనండీ! మీరు గోదారోళ్లు కదా! మీకు బాగా పంటలు పండుతాయి కదా! మీరేటండీ, చెన్నై ఎల్తున్నార"ని అమాయకంగా అడిగాడు.

దానికి వెంకాయమ్మ .. "ఔనండీ, మీరంతా గోదారోళ్ళంటే బాగా బలిసినోళ్ళు అనుకుంటారు. మాలో కూడా పేదవాళ్ళున్నారండీ!" అని దీర్ఘంగా ఈడుస్తూ పలికింది. దానికి నారన్నాయుడు "అలాగేటండీ మీలో పేదోళ్లున్నారా!" అని ఆశ్చర్యంగా అడిగాడు. మీవోళ్లు బాగా చదువుకున్నోళ్ళని, తెలివైనోళ్ళని అందరూ అంటుంటారని, అమాయక చక్రవర్తిలా మొహం పెట్టేడు.

దానికి వెంకాయమ్మ "నిజమేనండీ! మా చదువూ, మా జ్ఞానమూ ఎందుకూ పనికిరానివి. మా ఊరు రాపాక. మాది పోలవరం ప్రాజెక్టులో ముంపు గ్రామం. ప్రభుత్వం మమ్మల్ని వేరే చోటుకు తరిమేసింది. మాకు ఇవ్వాల్సిన డబ్బులు పూర్తిగా ఇవ్వకుండానే తగిలేసింది." అంటూ బాధతో నిట్టూర్చింది.

"ఔనటండీ, మీకు ఆరండార్ ప్యాకేజీ వచ్చింది కదా! ఒకపక్క ఇల్లూపొల్లూ ఇస్తారు కదండీ. మీ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి కదండీ!" అన్నాడు నారన్నాయుడు.

"ఏం పునరావాసమో? ఏం పరిహారమోనండీ? అవి ఎప్పుడు అందుతాయో! లేదో తెలియని పరిస్థితి. అంతవరకు మేము పల్లీగల్లించుకొని కూర్చోవాల్సిందే!" అన్నాడు అన్నాడు బుల్లబ్బాయి.

"కొంతమందికి అప్పటి ప్రభుత్వం ఎకరాకు లక్షే ఇచ్చింది. ఇప్పటి నాయకుడు మాత్రం తన పాదయాత్రలో ఎకరాకు ఐదు లక్షలు ఇస్తామన్నాడు. తీరా అధికారం వచ్చాక, ఆ హామీలన్నీ అటకెక్కిపోయాయి."

దానికి చిన్నమ్మి ఇలాగంది. "ఓసోసి అలాగా! మామూ మడ్డువలస రిజర్వాయర్ ముంపు గ్రామస్తులమే. మా ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టి నలభై ఆరేళ్లయ్యింది. మా భూములకిచ్చిన డబ్బులు హారతి కర్పూరంలా కరిగిపోయాయి. అవి మా ఆడపిల్లల అక్కెమ్మల పెళ్లి ఖర్చులగా మాసిపోయాయి. మా జ్వరాలకి జబ్బులకి జలగడిగీసాయి. ఇప్పుడు మాకు భూమి లేక, కూలి దొరక్క, మా ఊర్లో ఉండలేక చెన్నై బయల్దేరాం. ఇంకా మా బొబ్బిలి గుడ్డులకు డబ్బులు అందనేలేదు. ఆ డబ్బులు రాజులకివ్వాలా! రైతులకివ్వాలా! అని ప్రభుత్వం ఆలోచిస్తున్నాది. కోర్టులు కూడా తేల్చలేకపోతున్నాయి. ఇప్పుడు మీరు ఆరండార్ ప్యాకేజీలంతన్నారు. అవేవీ మాకు తెలీదు. పచ్చ పచ్చని పంట పొలాలతో అద్దం భరణిలా ఉన్న మా ఊరు, గంగమ్మ ఒడిలో కలిసిపోయింది. ఇప్పుడు పునరావాసంగా ఇచ్చిన ఊరు మాత్రం మనుషులు లేక శ్మశానం దిబ్బలా మారింది. ఉద్యోగాలు సద్యోగాలు ఉన్నోళ్లు, ఆమాత్రమీమాత్రం ముందు జాగ్రత్తగా వొడ్డీలకీవోసీలకిచ్చి గడించిన పెద్దోళ్ళు పట్నాలకు పోయి దర్జాగా బతకతన్నారు. మామూ ప్రాజెక్టుకి ఆనుకుని ఉన్న కొత్తూరులో దీనంగా కాలం ఎల్లదీత్తన్నాం. తాగడానికి పనికిరాని నీటితో సావాసం సేత్తన్నాం. జలగలు, పాములు, కప్పలు, తాబేళ్లు మా ఇళ్లల్లో దూరిపోతున్నాయి. భయం భయంగా బిక్కుబిక్కుమంటూ బతకతన్నాం. పండించుకోవడానికి భూములు లేవు. బతికేందుకు ఎటువంటి ఆధారం మాకు లేదు. పిల్లాజల్లలతో ఉపవాసాలు చేస్తూ బతుకు ఈడుసుకొత్తన్నాం. దాంతో ఈ బాధల నుండి ఇముక్తికే చెన్నై బయల్దేరామ"ని వరసగా పేర్చుకొచ్చింది.

ఇంతలో సాదాసీదాగా కనిపించే ఓ పెద్దమనిషి వారి మాటలు విని. "కమ్యూనిస్టులు నిర్వాసితుల తరపున 'పోలవరం పోరుకేక' పెడుతున్నారు. అది మీకు ప్రయోజనకారి కావచ్చు"ని అనడంతో అక్కడ ఉన్న నిర్వాసితులంతా ఊరట చెందారు. అలా అలా సికాకులపోల్లు, గోదారోళ్ళు కలగలిసి ఎర్రజెండా కబుర్లలో మునిగిపోయారు.

– పిల్లా తిరుపతిరావు
70951 84846

పోలవరం పొలికేక

అడవి తల్లి కొంగు బట్టి
అడుగు వేసి నడిచినట్టి
కాయా కష్టం తప్ప
మాయా మర్మమెరుగనట్టి
గిరిజనుడు.. ఇప్పుడు
పుట్టిన భూమికి పరజనుడు !
కన్నతల్లి వంటి ఊరు
కళ్ళముందే జల సమాధి !
తరతరాల అనుబంధం
తెగిపోతూ ఉన్నది
చేసిన త్యాగాలకు
ఇచ్చిన విలువేది?
నిరాశ్రయుల కన్నీరే
ఆ పనులకు పునాది
గిరిజనుడు ఇప్పుడు
పుట్టిన మట్టికే పరజనుడు!
ఈ కొండా కోనలకు
రాముడొచ్చినాడంటరు!
ఎంగిలి పళ్ళిచ్చిందని
శబరి కథను చెబుతుంటరు
కష్టాలు నష్టాలు
ఇక్కడనుభవిస్తుంటే
రామ జపం పాలకులు
కన్నెత్తైనా చూడరు
ఊరూరా పూసిన
మోదుగ పూలమ్మలారా!
పులులను వెంటాడిన
పూర్వపు విల్లమ్ములారా!
రేలారే రేలారే..
లేలేరే రారా రే..
పోరు జెండ పొలికేకకు
ఎరుపెక్కెను గోదారే!

– నల్లి ధర్మారావు

వినపడలేదా?



పల్లవి :
వినపడలేదా పోలవరం పోరు కేక
కనబడలేదా గోదావరి ముంపుఘోష
తరతరాల చరిత్రను మా తాతల
పాద ముద్ర లోదిలిసి పొమ్మంటే...
పోతామనుకున్నారా....
తిరగ బడలేమనుకున్నారా ..

చరణం :1
లక్షలాది జనం ఇళ్ల జలగండం అవుతుంటే ...
కోట్లకొలది ప్రజల ఆస్తి
నీట మునిగిపోతుంటే ...
కనపడ లేదా... 2

చరణం : 2
అడవితల్లి బిడ్డలు,
గోదారి పువ్వులు
స్వచ్ఛమైన మనసులు,
ప్రకృతి గిరిపుత్రులు ...
కనపడలేదా... 2

చరణం : 3
పోలవరం ప్రాజెక్టులో
సర్వం కోల్పోతుంటే
నిర్వాసిత గిరిజనులకు
నిలువ నీడ లేకుంటే
కనపడ లేదా...2

చరణం : 4
సిగ్గులేని ప్రభుత్వాన్ని
నిగ్గ దీసి అడిగేందుకు
సంద్రం ఉప్పొంగినట్టు
జన జాతర కదిలొస్తుంటే
కనపడ లేదా...2
అది గదిగో జనం జనం
రగిలింది రణం రణం
మండుతున్న అగ్నికణం
కదిలింది ఎర్ర ప్రభంజనం
చూస్తుంది మీ పాలన అంతం

– రెడ్డి శంకరరావు
94943 33511

నదిలేని ఊరి నుంచి ...



ఆ ఊరు నుంచి క్రితం ఏడు కొందరు
వెళ్లిపోయారు
ఈసారి అతని వంతు వచ్చింది
మునుపు వెళ్లినవాళ్లలాగే అతనూ
కదిలి వెళ్లిపోతుంటే –
ఎవరిదో తెలిసిన గొంతే ఎక్కడనుంచో
వినిపించింది!
ఆగి చుట్టూ చూశాడు ...
ఎవరూ కనిపించకపోయేసరికి
మళ్లీ నడక మొదలుపెట్టాడు
ఎవరో మళ్లీ పిలుస్తున్నారా?
పిలిచినట్టే అనిపించి ఆగి మళ్లొకసారి
చుట్టూ పరికించాడు
లేరు, పిట్ట మనిషైనా కనిపించలేదు !
ఇక వెనక్కి తిరగడానికి మనసొప్పక
ముందుకే నడిచాడు
అతను నడిచిన తోవంతా నీళ్లులేని
ఎండిన నది పరుచుకుని వుంది
ఇంతవరకూ అతనిని పిలిచినది నదో
వూరిని వదిలి వెళ్లిపోతున్నాడని తెలిసి
బోరున ఏడ్వలేక
లోలోపలే కుమిలిపోతున్న
అతనో
ఆ ఊరి నుంచి ఇంకొంతమంది
రెప్పలు మూసిన నది వొడ్డున అతని వెనుకే
నడుస్తున్నారు!

– బాల సుధాకర్
96764 93680

ఆమె నడుస్తోంది

అప్పుడెప్పుడో పొలాల్లో కలుపు తీయడానికో
పత్తి ఏరడానికో మిరపకాయ కొయ్యడానికో
మొదలైన నడక, ఇప్పటికీ నడుస్తూనే ఉంది
తనకోసం తనవాళ్లకోసం మొదలుపెట్టిన నడక
ఇప్పుడు లోకం కోసం నడుస్తూ ఉంది
రేపటి తన పిల్లల బాగుకోసం జనం బాగుకోసం
పొలం గట్ల మీంచి రోడ్డునపడి నడుస్తోంది
సద్దన్నంలో ఇంత పచ్చడి కలుపుకొనో
ఇన్ని మజ్జిగనీళ్లు పోసుకొనో తాగిన రోజుల్నుంచి
అలవాటైన నడకే అయినా
ఇప్పుడు మళ్లీ కొత్తగా నడుస్తోంది
ఎకరాల పొలాలు గజాలుగా మారాక
మట్టిని, తనని తవ్వుకుపోతున్న
సరికొత్త రాక్షసమూకల్ని ఎదుర్కోడానికి
అపర కాళికలా మళ్లీ నడుస్తోంది
గర్భవతని చూడకుండా పొట్టలో తన్నిన వాళ్ల
ఉసురు తీయడానికి
చేతిలో తప్పటడుగులు వేస్తున్న చిన్నారితో
గర్భంలో పుట్టుకకోసం ఎదురుచూస్తున్న
ఇంకో చిన్నారితో నడుస్తూనేవుంది
మోసకారి మాయలమరాఠి తేనె పూసిన కత్తి నుంచి
స్రవిస్తోన్న కన్నీటిని ఈదుకుంటు నడుస్తోంది
వాడు విసిరే మాటల బాణాలకు మరింత పదునెక్కి
తన లక్ష్యం వైపు సాగిపోతోంది
రంగు మార్చిన రాక్షసుల నిర్బంధాల నడుమ
వేసే ప్రతి అడుగూ బలంగా
రేపటిలోకే పడుతోంది
పిచ్చోడి చేతికి దొరికిన రాయి
తగలరాని చోట తగులుతున్నా
దుఃఖపు గాయాల్ని లెక్కచేయకుండా నడుస్తూనేవుంది
ఇనుపకంచెలు పరదాల చాటున
దాక్కుని నడిచే నడక కాదిది
కుట్రల్ని, కులాల కంపుల్ని, ముళ్ళకంపల్ని దాటుకుంటూ
ఒకే లక్ష్యంతో నడుస్తున్న నడక
జనం కోసం నడక
జనంతో నడక

– బండ్ల మాధవరావు

నిర్వాసిత

ఒక దుఃఖపు నేల మీంచి వస్తున్నాను
బతుకుపోరులో ఓడిపోయి ..
అడవిలో ఆకుల్లా రాలిపోయిన
పురా జ్ఞాపకాల ఆదివాసీగూడల్లోంచి వస్తున్నాను
పాపికొండల అందాల మాటున
పడగలెత్తిన జలకోర
గూడేల్నీ, గూడేల్లోని బతుకుల్నీ మింగేసాక
మనుషుల ఆనవాళ్లులేని
మరుభూముల్లోంచి వస్తున్నాను !
దుఃఖం పూడుకుపోయిన గూడల గడపల్లో
ఆరని కన్నీటి తడిని ఒత్తుకుంటూ వస్తున్నాను
పునరావాసం కల్పిస్తామనీ ..
పరిహారమందిస్తామనీ ..
నీటిమీద మాటలతో నమ్మించిన రాజ్యం
పుట్టి పెరిగిన తరాల నేల మీంచి
ఆదివాసీ బిడ్డల్ని తరిమిగొడుతున్న
ఒక దుర్భర సందర్భంలోంచి వస్తున్నాను !

అమతోత్సవాల వేళ ..
ఒక అరణ్య రోదనలోంచి వస్తున్నాను
బతుకు తెరువు కానరాక బావురుమంటోంది
పైడిపాక
మౌనంగా తలబాదుకుంటోంది
మామిడిగొంది
దశాబ్దాల దుఃఖం ముందు చేతులెత్తేసింది
చేగొండపల్లి
పొగిలి పొగిలి రోదిస్తోంది పోలవరం
దశాబ్దాల వనవాసం ముగిసినా ...
ఇంకా వెలుతురు ఛాయలు కనిపించని
వందలాది గిరిజన గూడేల
చీకటి కన్నీళ్లను చేదుకుంటూ వస్తున్నాను
నోటికాడ మెతుకునూ,
మట్టిమీద బతుకునూ కోల్పోయి ..
కన్నీళ్లమీంచి కాలాన్ని దాటుతున్న
ఒక నిర్వాసిత నేలమీంచి వస్తున్నాను !

చెట్టూ పుట్టా పిట్టా పులుగూ గొడ్డూ గోదా
సమస్త పాశాలు జలసమాధయ్యేక ..
అనేకానేక శిశిర గీతాల్నీ
బృందగానాలుగా పాడుకుంటున్న గోధూళి వేళల్నీ
తలకెత్తుకుంటూ వస్తున్నాను
కూలిచేస్తే గానీ కుండాడని బతుకులన్నీ
అడవితో అంటు కట్టుకున్న బంధాలను ..
మట్టితో పెనవేసుకున్న
తరాల రుణానుబంధాల్ని తెంచుకొనీ ..
ఊరునీ, ఉనికినీ కోల్పోయిన
ఒకానొక వలసదుఃఖంలోంచి వస్తున్నాను !

రేపటి పోరాటానికి ..
తూరుపు తురాయి పూల వనంలో దాచిన
విల్లమ్ములు వాళ్లకందించే వస్తున్నాను!

– సిరికి స్వామి నాయుడు

నిర్వాసితుల వ్యథ 'పొద్దు ములిగిపోయింది ..!'

అభివృద్ధి పేరిట జరుగుతున్న మాయ వల్ల ఊర్లకి ఊర్లు అదృశ్యమవడం ఇటీవలి కాలపు పోకడ. భారీ ప్రాజెక్టుల వల్ల ఎన్నో గ్రామాలు ముంపుకు గురయి, తమ ఉనికిని కోల్పోతున్న ఉదంతాలు అనేకం. ఊరే ఉనికిని కోల్పోయినప్పుడు మరి మనిషి మాటేమిటి? ఊరే లేని వాడవుతాడు. సొంత నేలకి దూరమవుతాడు. నిర్వాసితుడవుతాడు.

కొందరి మేలు కోసం ఎందరో త్యాగాలు చేయాల్సి రావడం మనదేశంలోని ఓ కర్కశమైన వైచిత్రి. పలు ప్రయోజనాలు కల్పిస్తామని భ్రమింపజేసి, అరాకొరా పరిహారాలు విదిలించి నిర్వాసితుల అడ్డు తొలగించుకుని తమ పనులు చక్కబెట్టుకుంటారు అధికారులు. పరిహారం అందని బాధితులది ఓ గోడు అయితే, కాస్తో కూస్తో డబ్బు చేతికంది దాన్ని వథా చేసుకుని, వేరే ఏ పనీ చేయలేక, ఇతర ఉపాధి లేక పస్తులుండేవారిది మరో వ్యథ. ఈజీ మనీకి అలవాటు పడిన యువత నిర్వీర్యమై ఏ పని చేతకాక, భవిష్యత్తుని చేతులారా పాడు చేసుకుంటుంటే నిస్సహాయంగా మిగిలిపోతున్న పెద్దలది మరో వేదన!



ముంపు రైతులను, రైతు కూలీలను జీవచ్ఛవాలుగా మారుస్తున్న వైనాన్ని ఎనిమిది మంది రచయితలు తమ కథల ద్వారా చెబుతారు. ఆ కథలు అన్నింటినీ కలిసి "పొద్దు ములిగిపోయింది" పేరిట ఒక సంకలనంగా తీసుకొచ్చారు. ముంపు ఇతివృత్తంపై రాసిన కథలు కాబట్టి, కథల్లో కాస్త రిపిటీషన్ కనిపిస్తుంది. కాని సమస్యని వేర్వేరు కోణాల నుంచి చెప్పడం వల్ల ఒకే అంశాన్ని పదే పదే చెబుతున్న భావనని బాగా తగ్గించగలిగారు రచయితలు. **ఈ పుస్తకంలోని కథలను పరిచయం చేసుకుందాం.**

ప్రాజెక్టుల వల్ల భూమి కోల్పోయి జీవనోపాధి కోసం, పరిహారంగా వచ్చే డబ్బుతో ట్రక్కర్ కొనాలనుకుంటాడు వరాల్నాయుడు. రవాణా సౌకర్యం లేని వివిధ గ్రామాల మధ్య ట్రక్కర్ నడిపి పొట్ట పోసుకోవాలనుకుంటాడు. కాని ఓ దొరగారు బస్సు కొని ఆ రూట్‌లో నడపబోతున్నాడనీ, తన సమీప బంధువు కూడా దొరతో చేతులు కలిపాడని తెలుసుకుంటాడు. గడ్డిపోచగా ఉంటుందనుకున్న ఆ ఒక్క ఆధారమూ పోయేసరికి నిస్సహాయతతో గుండె చెరువవుతుంది **('ముంపు' కథ, గంటేడ గౌరునాయుడు).**

ముంపు గురించి వినడం ఎలా ఉన్నా నది ఉప్పెనై ఊరిని ముంచేస్తుంటే ఎలా ఉంటుందో రచయిత చిత్రిస్తారు. పరిహారం కోసం ఒకే కుటుంబాన్ని రెండు కుటుంబాలుగా రాయించుకోడంలో విజయవంతమైనా, సింహాచలం తండ్రి అప్పలస్వామి నాయుడిని పోగొట్టుకోడం విషాదం. 'అల్పజీవిని చుట్టేసి మింగడానికి సిద్ధంగా ఉన్న కొండచిలువలా ఉంది నాగావళి' అనడంలోనే తెలుస్తుంది ముంపు తీవ్రత ఎంతుందో..! **('వరదగోస' కథ, చందనపల్లి గోపాలరావు).**

రైతులకీ, పోలీసులకి మధ్య జరిగే ఘర్షణ గురించి చదివితే గగుర్పాటు కలుగుతుంది. అప్పులిచ్చే ఫైనాన్సు పాపారావ్ లాంటి వాళ్ళు సమాజంలో ఎంత మందో? మనుగడ కోసం పోరాటం తప్పనప్పుడు, ఓ రైతు దాన్ని సమర్థించిన తీరు ఉద్వేగాన్ని కలిగిస్తుంది. 'ఇప్పుడు దెబ్బలాడితే రేపటికి దారి దొరుకుతాది' అంటాడు సింహాచలం. ఈ ఒక్క వాక్యం చాలు కథనీ, కథా శీర్షికని జస్టిఫై చేయడానికి ... **('రేపటి ఉదయం కోసం', చింతా అప్పల్నాయుడు).**

శివభాగవతం కళాకారుడు పోలయ్య వృత్తిరీత్యా కమ్మరి. కులవృత్తులు నశించిపోయాయనీ, కళని నమ్ముకుంటే కడుపు నిండదని తెలిసిన పోలయ్య మోసపోయిన వైనం గుండె బరువెక్కిస్తుంది **('చీకటి' కథ, పల్ల రోహిణికుమార్).** ముంపు, పరిహారాలు, ఉమ్మడి బతుకులు సాగించే ఒకే ఊరి ప్రజలని రెండు వైరి వర్గాలుగా ఎలా మార్చాయో తెలుసుకోడం విషాదం ... **('మాయ' కథ, గంటేడ గౌరునాయుడు).** కళ్ళ ముందు కనబడేదంతా నిజమైన అభివృద్ధి కాదని తెలిసిన ఓ ఉపాధ్యాయుడు జనాభా లెక్కల కోసం ఓ ఊరికి వెడితే అక్కడ ఎదురైన అనుభవాలు అతని గుండె బరువెక్కిస్తాయి. 'మన బతుకులు గురించి అడిగితే ఎవులయినా ఏటి సెప్పగలము సెప్మీ' అని వాపోయే జనాలు! తమ గురించి చెప్పుకోడానికి ఏమీ లేకపోవడం వల్లా, ఓ యువకుడి వ్యసనాల వల్ల ఓ పెళ్ళి సంబంధం తప్పిపోయిన వైనం ఎన్నో ప్రశ్నలని రేకెత్తిస్తుంది **('జనగణన' కథ, చందనపల్లి గోపాలరావు).**

వర్షం ఓ రైతుకి ఎంత హర్షం కల్గిస్తుందో.. నేల తడిస్తే ... రైతు కళ్ళలోనూ చెమ్మ! ముంపు వల్ల పరిహారంగా వచ్చిన కాస్త డబ్బునీ వడ్డీలకి అప్పులిచ్చి నష్టపోయిన ఆ రైతు దుఃఖం తీర్చలేనిది. బస్టాండ్‌లో కూలీగా మారిన ఆ రైతును కాలం మౌనంగా గమనిస్తుంది **('ముంపు బతుకులు' కథ, తేజోమూర్తుల ప్రకాశరావు)** ఇంటి దగ్గర కోడలితో మాటలు పడే కన్నా, పనికెళ్ళి అక్కడ మేస్త్రీ చేత తిట్లు తినడం నయం అనుకుంటాడు అప్పలస్వామి. భూములు పోయాక కురిసే వర్షం రైతుకి ఎంత చిరాకు కలిగిస్తుందో అప్పలస్వామితో పాటు పాఠకులకీ అనుభవమవుతుంది. డబ్బు గురించిన ఆలోచనల్లో రోడ్డు మీద అటూ ఇటూ నడుస్తూ, ఓ కారు కింద పడినప్పుడు చచ్చిపోయాడేమోనని అందరూ భయపడతారు. "నిజానికి నేనెప్పుడో చనిపోయాను గదా! 'సెవానికి సావేటి?' అనుకుంటాడు అప్పలస్వామి **('నేనెప్పుడో' కథ, చందనపల్లి గోపాలరావు).**

అభివృద్ధి పేరిట జరిగే విధ్వంసం కనబడని దెబ్బలు ఎలా కొడుతుందో పాలకొల్లు రామలింగస్వామి 'కవుకు దెబ్బలు' కథ చెబుతుంది. సొంత ఊరిలో చక్కని హొటల్ నడుపుకునే కుటుంబం బ్యారేజి పుణ్యమా అని అన్నీ పోగొట్టుకుని ఊరు కాని ఊరులో టిఫిన్ బండి పెట్టుకుంటుంది. అక్కడా ఎన్నో అవమానాలు భరిస్తూ, కాసిన్ని మంచిరోజుల కోసం ఎదురుచూస్తారు. చివరికి అన్యాయాన్ని ప్రశ్నించాలనే ఆలోచనతో అందుకు సిద్ధమవుతాడు ఆ కుటుంబంలోని వ్యక్తి.

నిర్వాసితులను నిత్య నిర్వాసితులుగా మార్చే పరిస్థితులను తెలుసుకోవడం మనసుకి కష్టంగా ఉంటుంది. గవర్నమెంటు రికార్డుల ప్రకారం మనుషులేని ఊర్లకి పరిహారం అందుతుంది. రికార్డుల్లో ఉన్న ఊర్లో జనాలు ఉండరు. మనుషులన్న ఊరు రికార్డులో ఉండదు. ప్రభుత్వం దృష్టిలో వాళ్ళసలు లేనే లేరు. అలాంటివాళ్ళు రేపేం చెయ్యాలో తెలుసుకుంటారు **('నిత్య నిర్వాసితులు' కథ, మల్లిపురం జగదీశ్).** చెట్టంత మనిషి పిడికిలంత పిచుకై ఉనికి నశించిన తమ ఊరికి వెళ్ళి తనివితీరా చూసుకుంటాడు. 'పాత ఊరిని ప్రోజెక్టు మింగేస్తే, కొత్త ఊరుని పట్నమ్మింగేసింది' అనుకుంటాడు. నీటిలో మునిగిన ఇంటిని చూసుకోడానికి 'మిట్టగిడిసి'లా మారిపోతాడు. చివరికి సొంత ఊరి మట్టిలో కలిసిపోవాలని నీటిలోంచి బయటకొచ్చి మట్టిలో మట్టిగా మట్టిబెడ్డగా మారిపోతాడా రైతు.. **('ఇదొక పిట్ట చెప్పిన కథ' కథ, గంటేడ గౌరునాయుడు).**

ఊరు మునిగిపోతోందన్న ఒక దుఃఖం, అప్పటి దాకా తనతోనే ఉన్న మిత్రుడు దూరమవుతున్నాడన్న బాధ సోములిని కుదిపేస్తుంది. గుండెలోని ఆ అలజడి సోముల్ని ఎటు నడిపింది? నాగావళి మింగింది అతన్నేనా? మనసు భారమవుతుంది చదువరులకు **('అలజడి' కథ, పక్కి రవీంద్రనాథ్).**

"ముంపుకు గురై, సొంత ఊరిని విడిచిపెట్టాల్సి వచ్చిన ఆ మనుషులు ఎంత బలహీనమవుతారో చెప్పిన కథలివి" అంటారు పెనుగొండ లక్ష్మీనారాయణ తన ముందుమాటలో. కాదనలేని వాస్తవం అది. స్నేహ కళా సాహితి, పార్వతీపురం వారు తమ రజతోత్సవం సందర్భంగా, గంటేడ గౌరునాయుడు సంపాదకత్వంలో మార్చి 2017లో ప్రచురించిన ఈ పుస్తకంలో 13 కథలున్నాయి. 142 పేజీల ఈ పుస్తకం వెల రూ. 75. అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాల్లోనూ లభిస్తుంది.

– కొల్లూరి సోమశంకర్

ఆదివాసీలకు అక్షర సంఘీభావం

2006 జనవరి 8, 9 తారీఖుల్లో ఖమ్మం జిల్లా సాహితీ స్రవంతి ఆధ్వర్యాన ఇరవై మంది కవులూ, రచయితలం పోలవరం ముంపు మండలాల్లోని ఇరవై గ్రామాల్లో పర్యటించాం. అక్కడి గిరిజనులు, గిరిజనేతరుల మనోభావాలను, ఆవేశాలను, ఉద్వేగాలను తెలుసుకున్నాం. "మా బతుక్కి మీరేం జేస్తరు? ముందది చెప్పండి!" వర రామచంద్రాపురం మండలంలోని పోచవరం ఆదివాసీలు మమ్మల్ని ప్రశ్నించారు. 'మీ బాధల్ని, 'పోలవరం వల్ల మీకు జరిగే నష్టాన్ని అందరికీ చెప్పి, మీరు చేసే పోరాటానికి మా సాయమూ అందిస్తామన్న తరువాత వాళ్ళు మాతో మాట్లాడారు.



పోలవరం ప్రాజెక్టు వల్ల మొత్తం 11 మండలాలు ముంపుకు గురవుతుండగా, అవన్నీ ఏజెన్సీ ప్రాంతాలే. 80 శాతం ఆదివాసీలు నివసించే రెండొందలకు పైగా గ్రామాలు, రెండు లక్షల మంది ప్రజలు, 2 లక్షల ఎకరాల సాగు భూమి, 90 వేల ఎకరాల్లోని అటవీ భూమి, అందులోని అటవీ సంపద మునిగిపోతున్నది. రాజ్యాంగం గిరిజనులకు రక్షణ కల్పించే ఐదవ షెడ్యూలు ప్రాంతంలో ఉన్న వీరు చెట్టుపుట్టలు వీడి, మైదానాల్లోకి నెట్టబడతారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, వారి మధ్య ఉన్న సంబంధాలు విచ్ఛిన్నమవుతాయి. ప్రకృతి రమణీయ పాపికొండలు, రెండు వందలకుపైగా చారిత్రక కట్టడాలు, ప్రాచీన ఆలయాలు కనుమరుగు అవుతాయి. ఇంత పెద్దఎత్తున నష్టానికి గురౌతున్న ప్రాంతాలు గల జిల్లాలోని కవులుగా, రచయితలుగా కనీస బాధ్యతతో మేం ఆయా ప్రాంతాల్ని సందర్శించాం. కవిత్వానికి కావలసినంత చైతన్యాన్ని, కథారచనకు కావల్సినంత జీవిత విభిన్న చిత్రాలను మేం వారి నుంచి పొందాము. మేము తిరిగిన అన్ని ప్రాంతాల్లోని గిరిజనులు, గిరిజనేతరులు తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని చెప్పారు. తమను ముంచే ప్రాజెక్టును మాత్రమే వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వ్యతిరేకించడానికి గల కారణాలనూ విశదపరిచారు. ప్రాజెక్టు కట్టినా, తమ బతుకులు ముంపునకు గురికాకుండా ఉండే మరో పద్ధతిని ఆలోచించండని వారు విన్నవిస్తున్న తీరు న్యాయంగా అనిపించింది. అడవిబిడ్డల అభిప్రాయాలను వారి మాటల్లోనే చూద్దాం.

"ఇక్కడే పుట్టినం. ఇక్కడే పెరిగినం. ఇక్కడే చస్త! 'చస్తే ఈ గోదావరిలోనే'. 'కోతులు కొండముచ్చులు ఈ చెట్లపై ఆకులు అలములు తిని బతకటం లేదా! అట్లనే బతుకుతం. ఈ అడవి వొదిలిపోం"

(రాజమ్మ, టేకూరు, వేలేరుపాడు)

"బయటికెళితే ఒక్కరమూ బతకం. మా పిల్లలు ఇపుడిపుడే అభివృద్ధిలోకి వస్తాండ్లు, మా బతుకు బజార్లైయొద్దు'

– (కెచ్చల వెంకటరెడ్డి, కట్కూరు)

"మా భూమి బంగారం. ఇత్తులు చల్లితే పంట చేతికొస్తది. ఇల్లాంటి మాకెక్కడా దొరకదు. ప్రాజెక్టు కట్టొద్దు. మా రాజ్యానికి మేమే రాజులం. ఎవ్వరిది వారికే కావాలి. పోరాటం చేస్తాం. మా భూమిపోతే మా బతుకుపొద్ది. తాటిచెట్టు గీస్తే నెల బతుకుతం. అక్కడ ఏం దొరుకుతుంది? ఊరోళ్ళందరమూ ఒకే మాట. ఊర్లను ముంచే ప్రాజెక్టు వద్దంటున్నాము.' **(కనక రాజేశ్వరి, కరకగూడెం).**

ప్రాజెక్టు నిర్వాసితుల రాష్ట్ర సంఘానికి అధ్యక్షుడు పాయం వెంకయ్యను కలిశాము. 'కొన్ని వందల ఏండ్ల నుంచి మేం ఇక్కడ నివసిస్తున్నాం. ముంపుకు గురయ్యే ప్రజలు, గ్రామపంచాయితీలు తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపాము. చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం మా హక్కుల్ని కాలరాస్తోంది. సంవత్సరంలో ఐదునెలలు అటవీ సంపదలపైనే ఆధారపడి గిరిజనులు బతుకుతారు. వేరే చోట ఇవేవీ దొరకవు. మేం సంవత్సరానికి ఐదుసార్లు పండుగ చేసుకుంటాం. పండగల్లో అందరమూ కలుస్తాం. మంచీచెడు చర్చించుకుంటాం. ఎవరికి ఏ నష్టం జరిగినా ఊరువాళ్ళం ఇంటికింత వేసుకొని ఆదుకుంటాము. మాది గుంపు సంస్కృతి. ఇది విచ్ఛిన్నమైతే మా సంస్కృతి అంతా నశిస్తుంది." అని ఆవేదన వ్యక్తం చేశాడు.

ఈ పర్యటన అనంతరం మేము ఆదివాసీలకు సంఘీభావం తెలుపుతూ 'పోలవరం–కవుల స్వరం' పేర కవితాగోష్ఠి నిర్వహించాం. పర్యటనలో పాల్గొన్న కవుల స్పందన ఇలా ఉంది : *'తన పిల్లల్ని తానే తింటున్న పాములా ఒకొక్క పల్లెను కబళిస్తుంది డ్యాము/ తుఫానులో చిక్కుకున్న జీవుల్లా ముంపు గ్రామాలు గొంతెత్తి రోదిస్తుంటాయి'.* అని షుకూర్ ఆందోళన వ్యక్తంచేశారు. *'ప్రాజెక్టులంటారు. ఫలితమిస్త యంటారు.. ఎవరికయ్యా! ఎద్దువుండు కాకికి ముద్దుకాక ఏమయితది?'* అని ఆదివాసీల బాధల్ని పలికించాడు కటుకోజ్వల రమేష్. *''ఊరికి నిప్పంటుకుంటే నీళ్ళు పోసేవాళ్ళం, ఇపుడు ఊళ్ళకు నీరంటుకొంటోంది ఏం చేయాలి?'* అని శేషగిరి ప్రశ్నించాడు. *'నది ఇపుడు ప్రకృతి కాదు, సరిహద్దుల్ని చెరిపేసిన కన్న్యూమరు గూడు', 'కొండ చిలువనెదిరించడం కొత్తకాదు మాకు, ప్రయత్నపూరిత ప్రళయాలకు ప్రతిఘటనే ఆనకట్ట!'* అని నినదించారు ఆనందాచారి.

'దుఃఖాశ్రువులే దావానలమౌతాయయి' (కాసర్ల రంగారావు); 'అడవిలో దొంగలుపడ్డారు' (హనీఫ్); 'ఆనాడు రెడ్ ఇండియన్లు వేసిన ప్రశ్న ఇపుడు ఆదివాసీలు వేస్తున్నారు' (విద్యాసాగర్); "పాపికొండల రమణీయ అందాల్ని మింగేస్తూ, బహుళజాతి సంస్థలకు లాభాలు అందిస్తూ' (జీవన్); 'బహుళార్థ సాధక ప్రాజెక్టు కాదిది, బహుళార్థ బాధక ప్రాజెక్టు (సాధనాల); 'ఇది ప్రభుత్వ సునామి' (రౌతు రవి) అంటూ కవులు ప్రతిస్పందించారు. హనుమాన్, మండవ సుబ్బారావు, మాల్యశ్రీ, శిరంశెట్టి కాంతారావు, దుర్గాచారి, సూర్యకుమారి, కవిత, పోతగాని సత్యనారాయణ, ఐ.వి., లెనిన్ శ్రీనివాస్ తమ అనుభూతులను కలబోసుకుంటూ ఆదివాసీలకు మద్దతు ప్రకటించారు.

ఈ పర్యటన మాకు సమాజం పట్ల బాధ్యతను మరోమారు గుర్తుచేస్తూ చైతన్యాన్ని అందించింది. కొండలు, లోయలు, ప్రకృతి అందాలు, గోదావరి– శబరి సంగమ సోయగాలు, అంతే అందంగా ఉన్న అక్కడి ప్రజల జీవనలయలను ఛిద్రం చేయబూనడం నేరమనిపించింది.

(పర్యటన అనంతరం వెలువరించిన 'జీవన్మరణం' పుస్తకానికి రాసిన ముందుమాటలోని కొన్ని భావాలు ఇవి.)

– కె.ఆనందాచారి

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం నేడు ధర్నా

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ప్రజాశక్తి -సత్తెనపల్లి (పల్నాడు జిల్లా)

వెటర్నరీ పోస్టుల భర్తీ కోసం విజయవాడలోని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేయనున్నట్లు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. ధర్నాలో నిరుద్యోగులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో నిరుద్యోగుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో రామన్న మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బండరీ అసిస్టెంట్ (ఎహెచ్ఎ) పోస్టుల భర్తీకి సిఎం, ఆర్థిక శాఖ అనుమతిచ్చినా అధికారులు కొత్తగా క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. మూడు నుంచి ఐదు రైతు భరోసా కేంద్రాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పోస్టులు మిగులుగా చూపిస్తున్నారని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలో గత మూడేళ్ల నుండి డెయిరీ, ఒకేషనల్, డిప్లమా చదివిన అభ్యర్థులు సుమారు 30 వేలకు మందిపైగా నష్టపోతున్నారని అన్నారు. ఈ మూడేళ్లలో సచివాలయాల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తారని నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు వేలకువేలు ఖర్చు చేసి కోచింగ్‌లు తీసుకున్నారని గుర్తు చేశారు. అధికారుల చర్య వల్ల వీరంతా ఆందోళనలో ఉన్నారని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలతో క్లస్టర్ విధానంపై ఇచ్చిన సర్కులర్‌ను తక్షణమే రద్దుచేసి ఖాళీగా ఉన్న 4,765 ఎహెచ్ఎ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వచ్చే రెండ్రోజులు మోస్తరు వర్షాలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. దీని ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే రెండు, మూడు రోజులపాటు మోస్తరు, అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. రాబోయే 48 గంటలపాటు జిహెచ్ఎంసి పరిధిలో ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే సూచనలున్నాయి. ఆదివారం రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 242 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లా బైంసాలో అత్యధికంగా 4.3 సెంటీమీటర్ల వర్షం పడింది. 40 ప్రాంతాల్లో మోస్తరు వాన పడింది. వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా-పశ్చిమబెంగాల్ తీరాలకు దగ్గరలో ఆవర్తనం నెలకొంది. దీని ప్రభావం వల్ల అక్కడే అల్పపీడనం ఏర్పడింది.

ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మండలం పత్తిపాక గ్రామంలోని స్టోన్ క్రషర్‌కు చెందిన టిప్పర్ అతివేగంగా రెండుసార్లు ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వారు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు రాజశ్రీ, ఆర్షిత, అక్షయరాజ్‌కు తీవ్రగాయాలయ్యాయి. కారు బెలూన్ తెరుచుకోవడంతో డ్రైవర్ ఆకాష్ సురక్షితంగా బయట పడ్డారు. అందరూ వరంగల్ కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బండారి కుమార్ తెలిపారు.

లౌకికవాదం లేకుండా

ప్రజాస్వామ్యం మనుగడ సాగించదు

- సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

స్వాతంత్ర్యం లేకుండా ప్రజాస్వామ్యం ఉండదని, రెండూ ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉన్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. లౌకికవాదం లేకుండా ప్రజాస్వామ్యం మనుగడ సాగించదని పేర్కొన్నారు. ఆదివారం నాడిక్కడ సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి అధ్యక్షతన హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం సీనియర్ నేత ఇఎంఎస్ నంబూద్రిపాద్ ఎంపిక చేసిన వ్యాసాలకు హిందీ అనువాదం 'మార్క్స్‌వాద్ లేదా ధరమ్ నిరపేక్ష (మార్క్సిజం అండ్ సెక్యులరిజం)' అనే పుస్తకాన్ని సీతారాం ఏచూరి విడుదల చేశారు. కాలికట్ విశ్వవిద్యాలయం మార్క్సియన్ స్టడీస్ అండ్ రీసెర్చ్ విభాగం తయారు చేసిన పుస్తకాన్ని ప్రముఖ హిందీ కవి విష్ణునగర్ ఏచూరి నుంచి అందుకున్నారు.

'దేశ అస్తిత్వం సెక్యులరిజంపై ఆధారపడి ఉంది. హిందూ రాష్ట్రాన్ని వ్యతిరేకించినందుకు, లౌకికవాదం కోసం నిలబడినందుకు గాంధీని చంపారు. పాకిస్తాన్ ముస్లిం దేశంగా ఏర్పడినప్పుడు, భారతదేశం హిందూ దేశంగా ఎందుకు మారలేదని హిందూవాదులు లేవనెత్తారు.

హిందుత్వ భావనకు హిందూ మతానికి సంబంధం లేదని స్వయంగా విడి సావర్కర్ స్పష్టం చేశారు. ఎప్పటికీ సెక్యులరిజం సంరక్షకుడు ఇఎంఎస్. ఇఎంఎస్ రచనలు నేటికీ సజీవంగా ఉన్నాయి. వాజ్‌పేయి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం గురించి తన మరణానికి కొద్దిసేపటి ముందు రాసిన వ్యాసంలో కూడా ఇఎంఎస్ బిజెపి గురించి, దాని ఆలోచనల గురించి స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు' అని ఏచూరి అన్నారు. ఇఎంఎస్ చైర్ కో-ఆర్డినేటర్ పి అశోకన్, ఉపాధ్యాయుడు ఎన్ఎం సన్నీ, ఢిల్లీ టీచర్స్ యూనియన్ నాయకుడు రాజీవ్ కన్వర్, జన సంస్కృతి, జనవాది లేఖక్ సంఘ్, జననాట్య మంచ్, కాలికట్ సర్వ కళాశాల ప్రతినిధులు మాట్లాడారు. ఇఎంఎస్ మనవళ్లు అనుపమ శశి, హరీష్ దామోదరన్ పాల్గొన్నారు.

62 ఏళ్ల తర్వాత తొలిసారి

ఢిల్లీ, ముంబైకు ఒకేసారి రుతుపవనాలు



న్యూఢిల్లీ : నైరుతి రుతుపవనాలు ఢిల్లీ, ముంబై నగరాలకు చేరాయి. రుతుపవనాల రాకతో రెండు నగరాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆయా నగరాలను నైరుతి రుతుపవనాలు తాకడంతో రెండు చోట్లా ఒకేసారి వర్షాలు కురవడం 62 ఏళ్లలో ఇదే తొలిసారి. ఇలాంటి అరుదైన సంఘటన చివరిసారిగా జూన్ 21, 1961న ఢిల్లీ, ముంబైల మీదుగా ఒకేసారి రుతుపవనాలు ప్రవేశించినప్పుడు జరిగిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. రెండు నగరాలు ఒకదానికొకటి 1,430 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. రుతుపవనాలు సాధారణంగా జూన్ 27న ఢిల్లీని తాకగా, ఈ ఏడాది షెడ్యూల్ కంటే రెండు రోజులు ముందుగానే వచ్చాయి. మరోవైపు ముంబైకు రుతుపవనాలు వచ్చే తేదీ జూన్ 11. అయితే ఈ సారి రెండు వారాలు ఆలస్యంగా నగరంలోకి ప్రవేశించాయని భారత వాతావరణ విభాగం తెలిపింది.

ఢిల్లీలో వాతావరణ సూచన

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ఆదివారం ఉదయం కురిసింది. ఉదయం 5:30 గంటల వరకు, నగరంలోని ప్రాథమిక వాతావరణ కేంద్రమైన సఫ్దర్‌జంగ్‌లో 47.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నైరుతి ఢిల్లీలోని పాలంలో 22 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఐఎండి డేటా ప్రకారం.. రుతుపవనాలు గతేడాది జూన్ 30న, 2021లో జులై 13న, 2020లో జూన్ 25న, 2019లో జులై 5న, 2018లో జూన్ 28న ఢిల్లీని ఆవరించాయి. ఆదివారం (జూన్ 25), సోమవారం (జూన్ 26) ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. బుధవారం (జూన్ 27), గురువారం (జూన్ 28) ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది.

ముంబైలో వాతావరణ సూచన

రెండు వారాల ఆలస్యం తర్వాత రుతుపవనాలు ముంబైకు చేరుకున్నాయి. సాధారణంగా జూన్ 11న రుతుపవనాలు చేరాల్సి ఉంది. నగరంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. పలుచోట్ల నీటి ఎద్దడి ఉన్నట్లు సమాచారం. ముంబైకి ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

12 మంది మిలిటెంట్ల విడుదల

- మహిళలు చుట్టుముట్టడంతో విడిచిపెట్టిన సైన్యం
- హోం మంత్రితో సిఎం భేటీ
- 30 వరకూ ఇంటర్నెట్ నిలిపివేత

ఇంఫాల్ : మణిపూర్‌లోని ఇతం గ్రామంలో 1,200 మందికి పైగా మహిళలు చుట్టుముట్టడంతో సైన్యం ఆదివారం 12 మంది మిలిటెంట్లను విడుదల చేసింది. ఇంఫాల్ ఈస్ట్‌లోని ఇథమ్‌లో మిలిటెంట్లు దాక్కున్నారనే సమాచారంతో సైనికులు గ్రామాన్ని చుట్టుముట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు మహిళల ఆధ్వర్యాన సుమారు 1200 నుంచి 1500 మంది ఆర్మీ వాహనాలను చుట్టుముట్టి, వాహనాలు ముందుకెళ్లకుండా అడ్డుకున్నారు. కొన్ని గంటలపాటు ఉద్రిక్తత కొనసాగడంతో 12 మంది మిలిటెంట్లను వదిలేయాలని అధికారులు నిర్ణయించారు. దీంతో, ఆందోళన విరమించారు. అనంతరం గ్రామంలో పెద్దసంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సైనికులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తుల ఆందోళన నేపథ్యంలో మొయితీ వర్గానికి చెందిన మొయిరంగథెం తంబాసహా మిలిటెంట్ గ్రూప్ కంగ్లీ యావోల్ కన్నా లుప్ సభ్యులు తప్పించుకున్నారు. మణిపూర్ సిఎం ఎన్.బీరేన్‌సింగ్ ఆదివారం హోం మంత్రి అమిత్‌షాను ఆదివారం కలిశారు. ఈ విషయాన్ని బీరేన్‌సింగ్ ట్వీట్ చేశారు. 'అమిత్‌షా పర్యవేక్షణలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గత వారంలో చాలావరకూ హింసను నియంత్రించగలిగాయి. ఈ నెల 13 నుంచి హింసాత్మక ఘటనల వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు' అని సిఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇదిలావుండగా, రాష్ట్రంలో ఇంటర్నెట్‌పై నిషేధం ఈ నెల 30 వరకూ కొనసాగుతుందని మణిపూర్ ప్రభుత్వం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది.

వాల్‌స్ట్రీట్ జర్నల్ మహిళా రిపోర్టర్‌కు వేధింపులు

- ట్విట్టర్, వెబ్‌సైట్లలో టార్గెట్ చేస్తున్న హిందూత్వ, బిజెపి అనుకూల గ్రూపులు
- అమెరికా పర్యటనలో మోడీని మైనారిటీలపై వివక్ష గురించి ప్రశ్నించిన సబ్రినా సిద్ధిఖీ

సబ్రినా సిద్ధిఖీ

మోడీ

న్యూఢిల్లీ : భారత్‌లో మైనారిటీలపై వివక్ష గురించి అమెరికా పర్యటనలో మోడీని ప్రశ్నించిన వాల్‌స్ట్రీట్ జర్నల్ (డబ్ల్యూఎస్‌జె) మహిళా జర్నలిస్టు సబ్రినా సిద్ధిఖీకి సోషల్ మీడియాలో వేధింపులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా, ట్విట్టర్ వేదికగా ఆమెను హిందూత్వ శక్తులు, బిజెపి అనుకూల గ్రూపులు టార్గెట్ చేస్తున్నాయి. ఆమెను, ఆమె వ్యక్తిగత నేపథ్యాన్ని లక్ష్యంగా చేసుకొంటూ కొందరు యూజర్లు పోస్టులు పెడుతున్నారు. ఆమె ముస్లిం వ్యక్తనీ, తల్లిదండ్రులు పాకిస్థాన్‌కు చెందినవారనీ, ఆ దేశంతో వారికి సంబంధాలున్నాయంటూ ఆన్‌లైన్‌లో హిందూత్వ శక్తులు హైలెట్ చేస్తున్నాయి. బిజెపి సమాచార విభాగం అధిపతి అమిత్ మాల్వియా నేతృత్వంలో ఇది జరగటం గమనార్హం.

సబ్రినా సిద్ధిఖీ డబ్ల్యూఎస్‌జెకు వైట్ హౌజ్ కరెస్పాండెంట్‌గా ఉన్నారు. ఇటీవల అమెరికాలో పర్యటించిన మోడీని భారత్‌లో మైనారిటీల వివక్ష గురించి సబ్రినా సిద్ధిఖీ ప్రశ్నించారు. విదేశీ పర్యటనలో మోడీకి ఇలాంటి ఒక ప్రశ్న ఎదురవటం ఇదే మొదటిసారి. దీనిని జీర్ణం చేసుకోలేక వెంటనే సోషల్ మీడియాలో బిజెపి, హిందూత్వ అనుకూల గ్రూపులు రంగంలోకి దిగాయి. ట్విట్టర్ ఖాతాలలో ఆమెకు వ్యతిరేకంగా పోస్టులు చేశాయి. ఆమెను 'పాకిస్థానీ ఇస్లామిస్టు'గా అభివర్ణించాయి. మోడీని అలాంటి ప్రశ్న అడగటంలో కుట్ర కోణం ఉన్నదని ఆరోపించాయి. "ఆమె భారత్‌పై మాత్రమే దాడి చేస్తుంది. ద్వేషించటం పాకిస్థానీల డిఎన్ఎ" అని మరొక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్టు కనబడింది. ఇక బిజెపి అనుకూల వెబ్‌సైట్లు కొన్ని మరొక అడుగు ముందుకేసి ఆమెపై ఆరోపణలను తీవ్రం చేశాయి. కల్పిత, ఊహాజనిత వార్తాకథనాలను ప్రచురించాయి. ఆమె పాకిస్థానీ తల్లిదండ్రుల కూతురు అని పేర్కొన్నాయి. ఇస్లామిస్టుల వాదనలను ఆమె ప్రతిధ్వనిస్తున్నదని ఆరోపించాయి.

ఆరోపణలను తిప్పికొట్టిన సబ్రినా

తనను టార్గెట్ చేసుకుంటూ ఆన్‌లైన్‌లో వస్తున్న ఆరోపణలపై సబ్రినా సిద్ధిఖీ ట్విట్టర్‌లో స్పందించారు. భారత్‌లో జన్మించిన తన తండ్రితో కలిసి భారత క్రికెట్ జట్టును ఉత్సాహపరుస్తున్న ఒక ఫోటోను తన ట్విట్టర్ హ్యాండిల్‌లో ఆమె పోస్టు చేశారు. కొందరు తన వ్యక్తిగత నేపథ్యం గురించి మాట్లాడుతున్నారనీ, దీనిపై పూర్తి చిత్రాన్ని అందించటం సరైనదనిపిస్తున్నదని ఆమె రాసుకొచ్చారు. కొన్ని సార్లు గుర్తింపులు అనేవి కనబడేవాటి కంటే క్లిష్టమైనవని పేర్కొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో

దోషులను కఠినంగా శిక్షించండి

గురుకులం వద్ద కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప

ప్రజాశక్తి ఉరవకొండ (శ్రీ సత్యసాయి జిల్లా)

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ఉరవకొండలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ఎదుట ధర్నా చేశారు. ధర్నాలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ.. ఉరవకొండలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పదమూడేళ్ల బాలికపై అదే పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేశారన్నారు. దీనిపై బాలిక తల్లిదండ్రులు పోలీసులకు రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు.

నిందితుడు గతేడాది కూడా లైంగిక దాడికి పాల్పడ్డారన్నారు. బాధితులకు న్యాయం చేయాల్సిన ఎస్ఐ వెంకటస్వామి, మరో మహిళా కానిస్టేబుల్ విద్యార్థి తల్లి, బంధువులను భయాందోళనకు గురిచేయడం దారుణం అన్నారు. అత్యాచారం జరిగిన సంఘటన తెలిసినా ఇప్పటి వరకు కలెక్టర్, ఎస్పి, గురుకుల పాఠశాల డిసిఒ సంఘటనా స్థలానికి రాకుండా నిర్లక్ష్య ధోరణితో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికపై అత్యాచారం ఘటనపై విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ కేసును తప్పుదారి పట్టిస్తున్న ఉరవకొండ ఎస్ఐ వెంకటస్వామి, మరో మహిళా కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హోతూరు పరమేష్, పేరెంట్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న ఆంజనేయులు, ఓబులపతి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకె హరి, ఎస్‌సి, ఎస్‌టి ప్రజా సమైక్య జిల్లా అధ్యక్షులు రమేష్ పాల్గొన్నారు.

విచారణ చేపట్టిన డిఎస్‌పి : ఉరవకొండలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో బాలికపై అత్యాచారం చేసిన సంఘటనపై గుంతకల్లు డిఎస్‌పి నర్సింగప్ప విచారణ చేపట్టారు. ఆదివారం ఆ పాఠశాల ప్రిన్సిపల్ సునీతతో కలిసి దర్యాప్తు చేశారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పలు విషయాలు ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ విచారణలో అర్బన్ సిఐ హరినాథ్, ఎస్ఐ వెంకటస్వామి, పాఠశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

సమసిపోయింది..

(మొదటి పేజీ తరువాయి)

వారాలలోపే ఈ తిరుగుబాటు జరిగింది. ఉక్రెయిన్ రష్యాపైన చేస్తున్న ఈ ప్రతిదాడి సంసిద్ధతకు వందల కోట్ల డాలర్ల వ్యయం చేసినప్పటికీ ఇప్పటికే ఉక్రెయిన్ సైనికులు వేలాదిగా చనిపోయారు. రష్యాతో తలపడిన ఉక్రెయిన్ ప్రతి రంగంలో మట్టిగరిచింది. పశ్చిమ దేశాలు ముఖ్యంగా అమెరికా, జర్మనీలు ఉక్రెయిన్‌కు అందించిన ప్రతి ఆయుధాన్నీ రష్యా నిర్వీర్యం చేసింది.

మరో రెండు వారాల్లో విల్నియస్‌లో నాటో శిఖరాగ్ర సభ జరగనుంది. ఈ సభలో రష్యా- ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ దారుణ వైఫల్యం ప్రధాన చర్చనీయాంశం కానుంది. ఈ తిరుగుబాటుతో అటువంటి చర్చ పక్కకుపోయే అవకాశం ఉంది. ఇటువంటి తిరుగుబాటు విజయవంతం కాకపోయినప్పటికీ రష్యన్ ప్రభుత్వాన్ని అస్థిరపరుస్తుందని, రష్యన్ సైనిక చర్యను బలహీనపరుస్తుందని అమెరికా, నాటో దేశాలు భావించాయి. ఈ తిరుగుబాటు తమను ఆశ్చర్యపరచలేదని అమెరికన్ సామ్రాజ్యవాద ప్రతినిధులు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తమ తక్షణ స్పందనలో పేర్కొన్నారంటేనే ఈ తిరుగుబాటు వెనుక అత్యున్నత స్థాయిలో నాటో దేశాల పాత్ర ఉన్నదనేది సుస్పష్టం. ఈ కిరాయి సైనిక తిరుగుబాటు కేవలం సిఐఎ కుట్రతో మాత్రమే జరిగిందనుకోవటమంటే రష్యా ప్రభుత్వంలోని వాస్తవ విభజనరేఖల్ని, విధానాలను నిర్ణయించే సామాజిక ప్రయోజనాలను విస్మరించటం అవుతుంది.

ప్రిగోజిన్ కిరాయి సైనిక తిరుగుబాటు అన్నింటికీ మించి పుతిన్ పాలనా వైఫల్యానికి ప్రతీకగా ఉంది. ఈ వైఫల్యం నుంచే ప్రిగోజిన్ ఆవిర్భవించాడు. తాను సృష్టించిన దుష్టశక్తిపైనే పుతిన్ తన నియంత్రణ కోల్పోవటం ఇక్కడ వైచిత్రి. అనేక దశాబ్దాలుగా పుతిన్, ప్రిగోజిన్ ప్రాణమిత్రులు. రష్యన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ నుంచి ఆవిర్భవించిన వ్యాగ్నర్ గ్రూపు పట్ల పుతిన్‌కు, ప్రభుత్వ యంత్రాంగంలోని ఇతర బలమైన శక్తులకు ఆశ్రిత పక్షపాతం ఉండేది. ప్రిగోజిన్ సంపన్నుడు. రష్యాలోని పెట్టుబడిదారీ వ్యవస్థను, రష్యా సహజ వనరులను రక్షించటానికి పుతిన్ చేస్తున్న ప్రయత్నంతో తాము నష్టపోతున్నామని రష్యాలోని సంపన్నవర్గం (ఒలిగార్క్స్) భావిస్తోంది. రష్యాలో పుతిన్ నాయకత్వంలోని పెట్టుబడిదారీ వ్యవస్థకు, ఒలిగార్క్‌లని పిలువబడుతున్న సంపన్న వర్గానికి మధ్య సమతౌల్యం అప్పుడప్పుడూ దెబ్బతింటూ ఉంటుంది. అలా దెబ్బతిన్నప్పుడు అనేక మంది సంపన్నులు రష్యాను వీడి ఐరోపా దేశాలలో తలదాచుకుంటున్నారు.

మొదటి నుంచీ ఉక్రెయిన్ విషయంలో కొద్దిపాటి సైనిక ఒత్తిడితో రష్యా భద్రతకు సంబంధించిన సమస్యలను పశ్చిమ దేశాలు పట్టించుకుంటాయని రష్యా భావించింది. నాటో కూటమి దేశాలు ఎన్ని హద్దులు దాటినా ఇదే విధానాన్ని రష్యా కొనసాగించింది. నేడు అది పుతిన్‌ను గద్దె దించే వరకు వచ్చింది. ఈ సైనిక తిరుగుబాటుతోనైనా అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాదంపట్ల రష్యా ఎంత వరకు అప్రమత్తం అవుతుందనేది, రష్యా అంతర్గత వైరుధ్యాలను పుతిన్ ఎలా సమతౌల్యంలో ఉంచుతాడనేది తెలియాలంటే వేచిచూడవలసిందే.

రష్యాకు వెనిజులా, నికరాగ్వా మద్దతు

వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్ ఒర్టెగా రష్యాకు మద్దతు ప్రకటించారు. రష్యాలో వ్యాగ్నర్ గ్రూపు సాయుధ తిరుగుబాటును ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. హింసాత్మక, రాజ్యాంగ విరుద్ధ మార్గాల ద్వారా అధికార మార్పు లేదా సాయుధ తిరుగుబాటును తాము తిరస్కరిస్తామని వెనిజులా ఒక ప్రకటనలో పేర్కొన్నది. రష్యా సార్వభౌమాధికారం, స్వయం నిర్ణయాధికారంపై దాడి చేయడాన్ని తిరస్కరిస్తున్నామని అందులో వివరించింది. వెనిజులా అధ్యక్షుడు సహా పలువురు ప్రతినిధులు ఈ ప్రకటనను తమ ట్విట్టర్ ఖాతాల్లో పోస్ట్ చేశారు. శాంతి, స్థిరత్వం, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన ఈ దాడిని ఎదుర్కొనేందుకు రష్యా ప్రజలకు సంఘీభావం ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితులు రష్యా ప్రతిష్ట, స్వభావం, విలక్షణత, బలానికి సవాళ్లు ఎదురవుతున్నట్టున్నాయని నికరాగ్వా అధ్యక్షుడు ఒర్టెగా తెలిపారు.

ప్రధాని మోడీకి 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' పురస్కారం

ఈజిప్టు : ఈజిప్టులో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' లభించింది. ఈజిప్టు అధ్యక్షులు అబ్దెల్ ఫతా ఎల్-సిసి దీనిని అందజేసి సత్కరించారు. 1915లో ప్రారంభించిన ఈ పురస్కారాన్ని దేశంతోపాటు మానవాళికి విశేష సేవలందించే వివిధ దేశాల అధినేతలు, రాజులు, ఉపాధ్యక్షులకు అందిస్తున్నారు. తాజాగా మోడీకి ఈ పురస్కారం వరించింది. అంతర్జాతీయ స్థాయిలో ప్రధాని మోడీకి ఇది 13వ పురస్కారం.

పురాతన మసీదులో మోడీ

ఈజిప్టు పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ అక్కడి ఓ పురాతన మసీదును సందర్శించారు. మతపెద్దలతో కలిసి అల్- హకీం- మసీదు మొత్తం కలియదిరిగిన ఆయన.. ప్రార్థనా మందిరం గోడలు, తలుపులపై చెక్కిన శాసనాలను పరిశీలించారు. 11వ శతాబ్దానికి చెందిన ఈ మసీదులో ఇటీవల చేపట్టిన పునరుద్ధరణ పనులను దావూదీ బోహ్రా వర్గానికి చెందిన మతపెద్దలు మోడీకి వివరించారు.

11వ శతాబ్దంలో కైరోలోనే అతిపెద్ద మసీదుల్లో ఈ 'అల్- హకీం- మసీదు' ఒకటిగా నిలిచింది. వెయ్యేళ్ల చరిత్ర కలిగిన ప్రఖ్యాత మసీదు 13,560 చదరపు మీటర్ల పరిధిలో విస్తరించింది. ఇందులో ప్రధాన ప్రార్థనా మందిరమే ఐదువేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. దీనిని ఫాతిమిద్‌కు (అరబ్ మూలాలున్న ఇస్మాయిలీ షియా వర్గం) చెందిన దావూదీ బోహ్రా వర్గం వారు ఇటీవల పునరుద్ధరించారు. ఈజిప్టుకు చెందిన ఈ దావూదీ బోహ్రాలు.. తొలుత యెమెన్, అక్కడ నుంచి భారత్‌కు వచ్చి స్థిరపడ్డారు. భారత్‌లో ఈ వర్గం జనాభా సుమారు 5 లక్షల వరకు ఉంటుంది.

అమెరికా, ఈజిప్టు పర్యటన పూర్తి

ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా, ఈజిప్టుల పర్యటన ఆదివారంతో ముగిసింది. ఆదివారం ఆయన ఈజిప్టు నుంచి మనదేశానికి బయల్దేరారు. 'ఈజిప్టులో నా పర్యటన చారిత్రాత్మకమైనది. ఇది భారతదేశం-ఈజిప్టు సంబంధాలకు కొత్త శక్తిని జోడిస్తుంది. మన దేశ ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసి ప్రభుత్వం, ప్రజల ఆప్యాయతకు ధన్యవాదాలు' అని మోడీ ట్వీట్ చేశారు.

అసోంలో భారీ వరదలు

- 9 జిల్లాల్లో 4 లక్షల మంది నిరాశ్రయులు

దిస్‌పూర్ : అసోంలో భారీ వరదలు వల్ల జనజీవనం అస్తవ్యస్తమైంది. తొమ్మిది జిల్లాల్లో నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరద నీరు మెల్లగా తగ్గుముఖం పడుతోంది. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు అసోం స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎఎస్‌డిఎంఎ) అధికారులు తెలిపారు. పలు బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ప్రజలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటి వరకు ముగ్గురు మరణించినట్లు అధికారులు తెలిపారు.

ఎస్‌డిఎంఎ నివేదిక ప్రకారం.. బక్సా, ఉదల్‌గురి, నల్‌బారి, లఖింపూర్, కమ్రూప్, గోల్‌పరా, ధుబ్రి, దర్రాంగ్, బార్‌పేట జిల్లాలకు చెందిన నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితులయ్యారు. ప్రజల సహాయార్థం 101 శిబిరాలు నిర్వహిస్తున్నారు. 81 వేలమందికి పైగా ఇక్కడ ఆశ్రయం పొందారు. ఐదు జిల్లాల్లో 119 సహాయ పంపిణీ కేంద్రాలు కూడా నడుస్తున్నాయి. 1,118 గ్రామాలు పూర్తిగా మునిగిపోయాయి. వరదల కారణంగా రైతుల పంటలు నాశనమయ్యాయి. 8,469.56 హెక్టార్ల భూమి పూర్తిగా నీట మునిగింది.

కరీంగంజ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. తొమ్మిది జిల్లాల్లో రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయంటే వరద బీభత్సాన్ని ఊహించవచ్చు. అసోం సిఎం హిమంత బిస్వా శర్మకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

లోక్‌నాయక్‌కు మోడీ స్ఫూర్తి ప్రదాత అట!

- ప్రసారభారతి నిపుణుల భాష్యం

న్యూఢిల్లీ : ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, విప్లవోద్యమాన్ని నడిపిన సోషలిస్ట్ నాయకుడు, లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్‌కు స్ఫూర్తినిచ్చింది ఎవరో తెలుసా? నరేంద్ర మోడీ అట. గుజరాత్‌లో విద్యార్థులు 'నవ నిర్మాణ్' పేరిట చేపట్టిన ఆందోళన విజయవంతం కావడంలో నరేంద్ర మోడీ నిర్వహించిన పాత్ర జయప్రకాష్‌లో స్ఫూర్తి నింపిందట. ఈ వివరాలతో కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రసారభారతి నిపుణుల బృందం ఓ పుస్తకాన్ని రూపొందించింది. అత్యవసర పరిస్థితి సమయంలో ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నిర్వహించిన పాత్రను కూడా అందులో వివరించారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ సీనియర్ నేతలు ప్రతిపక్షాలను ఏకం చేసి జనతా పార్టీని ఎలా ఏర్పాటు చేశారన్న విషయాన్ని కూడా ఇందులో తెలియజేశారు.

'జయప్రకాష్ చేపట్టిన ఉద్యమం కోసం అప్పుడు ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్న నరేంద్ర మోడీ యువతను సమీకరించారు. 1974లో ప్రజా జీవితంలో అవినీతికి వ్యతిరేకంగా గుజరాత్ విద్యార్థులు ప్రారంభించిన నవ నిర్మాణ్ ఆందోళనలో మోడీ క్రియాశీలక పాత్ర నిర్వహించారు. మోడీ ఆహ్వానం మేరకు జయప్రకాష్ అహ్మదాబాద్ వచ్చారు. ఇందిరాగాంధీపై పోరాడేందుకు అక్కడే అంగీకారం తెలిపారు. అప్పుడే మోడీలో ఉన్న సంస్థాగత నైపుణ్యాలను ఆయన గుర్తించారు' అని ఆ పుస్తకంలో ఏకరువు పెట్టారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ పుస్తకాన్ని ప్రజలలోకి తీసికెళ్లేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోంది. పనిలో పనిగా ఈ పుస్తకంలో అవకాశం ఉన్న ప్రతి సందర్భంలోనూ కాంగ్రెస్‌ను ఎండగట్టింది.

ఎత్తు తగ్గితే సమస్యలే : ఐసిఎంఆర్

- పట్టణ ప్రాంత పిల్లల ఆరోగ్య వృద్ధికీ ప్రతిబంధకాలు

న్యూఢిల్లీ : ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలకు పలు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని భారత వైద్య పరిశోధనా మండలి (ఐసిఎంఆర్) ఒక నివేదికలో తెలిపింది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ఉంటున్న చిన్నారులు పొడవుగా ఉంటారు. ఈ వెసులుబాటు ఇకపై వారికి ఎంతో కాలం ఉండకపోవచ్చు. 1990-2020 మధ్యకాలంలో 5-19 సంవత్సరాల మధ్య వయసున్న వారికి సంబంధించిన శరీర ద్రవ్యరాశి సూచిక (బిఎంఐ)పై ఐసిఎంఆర్ ఓ నివేదికను రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలను ఈ నివేదిక అధ్యయనం చేసింది. దీని ప్రకారం పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న చిన్నారుల బిఎంఐలో వ్యత్యాసాలు తగ్గిపోతున్నాయి. అంటే పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న పిల్లలు పొందుతున్న ప్రయోజనాలు, వారి వృద్ధి తగ్గుతూ వస్తోంది. ఈ విషయాలను నేచర్ జర్నల్ పత్రిక తాజా సంచికలో ప్రచురించారు. ఎత్తు తక్కువగా ఉన్నా, బిఎంఐ తక్కువగా ఉన్నా అనారోగ్యానికి గురికావచ్చునని, ప్రాణాలు పోయే ప్రమాదం కూడా ఉందని అధ్యయనం తెలిపింది. తక్కువ ఎత్తు ఉన్న వారు వివేకవంతులు కాలేరని, భవిష్యత్తులో విద్యలో వారి పనితీరు కూడా సరిగా ఉండదని వివరించింది. 5-19 సంవత్సరాల మధ్య వయసున్న వారిలో బిఎంఐ అధికంగా ఉంటే జీవితకాలం ఊబకాయంతో బాధపడే అవకాశం ఉందని, వారు సాధారణ వ్యాధులకు గురవుతారని పేర్కొంది.

'పిల్లలలో శారీరక శ్రమ తగ్గుతోంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. పట్టణ ప్రాంతాల వారి కంటే గ్రామీణ ప్రాంతాల వారిలో బిఎంఐ పెరుగుతోంది. దీంతో రెండు ప్రాంతాలకూ చెందిన 5-19 సంవత్సరాల మధ్య వయసున్న వారిలో బిఎంఐ తేడా తగ్గుతోంది. పిల్లల అభివృద్ధి కోసం అవసరమైన విధానాలు, కార్యక్రమాలను అమలు చేయాల్సి ఉంది. పేదరికం, ద్రవ్యోల్బణం, పౌష్టికాహార లోపం, కోవిడ్ కారణంగా వచ్చిన మార్పులు, ఉక్రెయిన్ యుద్ధం వంటి పరిణామాలు అభివృద్ధికి ఆటంకాలుగా నిలిచాయి. పిల్లలు ఆరోగ్యంగా వృద్ధి చెందడానికి సైతం ఇవి ప్రతిబంధకాలుగా ఉన్నాయి' అని ఆ నివేదిక వివరించింది.

డాక్టర్ రాధికా రెడ్డికి సత్కారం

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి : రాధికా రెడ్డి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వేమిరెడ్డి రాధికారెడ్డి అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో మహిళా డాక్టర్ల కోసం నారీ రవళి కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ ప్రాంతంలో ఉన్న హాయ్‌ల్యాండ్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎంఎ రాష్ట్ర మహిళ విభాగ అధ్యక్షులు డాక్టర్ జి.హేమలత అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రాధికారెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలోనూ మహిళల సంఖ్య క్రమక్రంగా పెరుగుతోందని తెలిపారు. మహిళలకున్న ఓపిక, తెలివితేటలతో వైద్య రంగంలో అద్భుతాలు ఆవిష్కరించ బడుతున్నాయని అన్నారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించేందుకు భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. మిషన్ పింక్ రాష్ట్ర అధ్యక్షులు, విజయవాడ ఐఎంఎ విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పివి దుర్గారాణి మట్లాడుతూ.. నిరంతరం ఒత్తిడితో కూడిన వృత్తిలో ఉన్న మహిళా వైద్యులకు మానసిక, శారీరక ఉపశమనం కోసం మహిళా వైద్యుల సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య విద్యా వైజ్ఞానిక సదస్సు నిర్వహించామని తెలిపారు. సమావేశంలో ఐఎంఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్, కోశాధికారి డాక్టర్ ఎం.రవీంద్రనాథ్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ పాల్గొన్నారు.

ఒక్కటవుతున్న గొంతులు

- పోలవరం నిర్వాసితుల పోరాటానికి వెల్లువెత్తుతున్న మద్దతు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి, విఆర్.పురం, కూనవరం

పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. నిర్వాసితుల సమస్యలపై అన్ని గొంతులూ ఒక్కటవుతున్నాయి. ఆదివారం విఆర్.పురంలో కొనసాగిన యాత్రకు అడవి వెంకన్నగూడెంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. పాదయాత్రతో కలిసి నడిచారు. సోములుగూడెం ప్రాంతంలో సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, రాజమహేంద్రవరం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు ఎస్ఎస్.మూర్తి, డివైఎఫ్ఐ అధ్యక్షులు బి.రాంబాబు మద్దతు తెలిపారు. చింతరేగుపల్లిలో ఎపి ఆదివాసీ గిరిజన సంఘం మైదాన ప్రాంత రాష్ట్ర కార్యదర్శి బి.గోపి, గౌరవాధ్యక్షులు బాలాజీ నాయక్, నాయకులు రాజు, మురళీకృష్ణ, ఆనందరావు, అమ్మిరెడ్డి, యోహాను, సున్నంవారి గూడెంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కవిత, జిల్లా కమిటీ సభ్యులు లలిత, పలువురు ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల బదిలీల సమస్యలపై ఉపాధ్యాయులు పాదయాత్ర బృందానికి వినతిపత్రం అందజేశారు. అదే ప్రాంతంలో సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి, నాయకులు సున్నం రంగమ్మ వినతి పత్రం ఇచ్చారు. అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కూనవరం మండల అధ్యక్షులు అన్నపూర్ణ సున్నంవారి గూడెంలో మద్దతు తెలిపి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు యలమంచిలి రవి, రైతు సంఘం నాయకులు బిబిజి.తిలక్, బాల నర్సారెడ్డి అడవి వెంకన్నగూడెంలో మద్దతు తెలిపి పాదయాత్రలో కలిసి నడిచారు.

రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకురాలు వంతల రాజేశ్వరి సున్నంవారి గూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని పోలవరం నిర్వాసితుల పోరు యాత్రకు తన సంపూర్ణ మద్దతు తెలిపారు. పార్టీలకతీతంగా ఈ యాత్రలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో టిడిపి విఆర్.పురం జెడ్‌పిటిసి సభ్యులు వి.రంగారెడ్డి, నాయకులు ముత్యాల రామారావు పాల్గొన్నారు. అడవి వెంకన్నగూడెంలో ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మద్దతు తెలిపారు.

సున్నంవారి గూడెంలో మహా పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న రంపచోడవరం టిడిపి మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, టిడిపి నాయకులు

ప్రజాసేవలో ప్రభాకరరావు

ప్రజాశక్తి- తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

సిపిఎం నాయకునిగా, ప్రజాప్రతినిధిగా మర్సకట్ల ప్రభాకరరావు నిరంతరం ప్రజాసేవలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన ఆయన 1995లో సిపిఎం నుండి విస్సన్నపేట జెడ్‌పిటిసి సభ్యులుగా గెలుపొందారు. ఐదేళ్లపాటు జిల్లా పరిషత్ నిధులతో ఆ మండల అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు. నిరుపేద వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందిన మర్సకట్ల షడ్రక్, జ్ఞానరత్నం పెద్ద కుమారుడు అయిన ప్రభాకరరావు 1999, 2014లో సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరువూరు ఎస్‌సి నియోజకర్గం నుంచి పోటీ చేశారు. సిపిఎం విస్సన్నపేట డివిజన్ కార్యదర్శిగా సేవలందించారు. పార్టీ విస్తరణలో భాగంగా నియోజకవర్గాలను డివిజన్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడంతో తిరువూరు డివిజన్ కార్యదర్శిగా 2000 నుండి 2014 వరకు పనిచేశారు. సిపిఎం ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సేవలందించారు. విద్యార్థి దశ నుండే సమాజ మార్పు కోసం, తాను నమ్మిన సోషలిజం సిద్ధాంతం కోసం ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తట్టుకుని తుదిశ్వాస విడిచే వరకూ సిపిఎంలోనే కొనసాగారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బిఆర్.తులసీరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం తదితరులు ప్రభాకరరావు భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఎం గంపలగూడెం, ఎ.కొండూరు, తిరువూరు, మైలవరం, విస్సన్నపేట మండలాల కార్యదర్శులు గువ్వల సీతారామిరెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, సాంబారు వెంకటేశ్వర్లు, రావూరి రమేష్, వి.నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సుందరరయ్య కాలనీ శాఖ సభ్యులు, వైసిపి నాయకులు, టిడిపి నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ప్రభాకరరావు మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభాకరరావు మృతికి మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య సంతాపం తెలిపారు.

ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు మృతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఎపియుడబ్ల్యుజె గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు (78) ఆదివారం రాత్రి 8:50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన వారం రోజులుగా హృద్రోగ సమస్యతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎపియుడబ్ల్యుజె అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పాటు సేవలందించారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు. ఆంజనేయులు మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, ప్రజాశక్తి సంపాదకులు బి తులసిదాస్ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసారు.

ఐజెయు, ఎపియుడబ్ల్యుజె, ఎపిడబ్ల్యుజెఎఫ్ సంతాపం

అంబటి ఆంజనేయులు మృతి పట్ల ఐజెయు అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, నగర అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ఐజెయు కౌన్సిల్ సభ్యులు ఎస్‌కె బాబు, సాంబశివరావు, రాష్ట్ర చిన్న పత్రికల సంఘం (స్మామ్నా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నల్లి ధర్మారావు, సిహెచ్ రమణారెడ్డి, ఎపియుడబ్ల్యుజె కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, వసంత్, రఘు, రామారావు, అజయ్, మురళి, విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అంబటి ఆంజనేయులు గత నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టులు, నాన్ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు కొనియాడారు.

అంబటి ఆంజనేయులు (ఫైల్)

ఫార్మసిస్టులకు జియో ట్యాగింగ్ !

- **నకిలీ మందులను అరికట్టేందుకు చర్యలు**
- **డిజి స్థాయిలో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశం**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని మందుల షాపుల్లో నిషేధిత, నకిలీ మందుల అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మెడికల్ షాపుల్లో పనిచేసే ఫార్మసిస్టుల ఫోన్ నెంబర్లను జియోట్యాగింగ్ చేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఔషధ నియంత్రణశాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని వైద్యారోగ్యశాఖ భావిస్తోంది. మందుల అమ్మకాల విషయంపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం ఆదేశించింది. నకిలీ మందులు (ఒరిజనల్ మందులు నమూనాలాగా ప్యాక్ చేసినవి) విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, ఒంగోలు, తిరుపతి, కర్నూలు వంటి పట్టణాల్లో నిత్యం వేలాది రూపాయల క్రయ, విక్రయాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో మందుల అమ్మకాలకు సంబంధించి ముఖ్యంగా హోల్‌సేల్ షాపులు, నిత్యం రూ.వేలల్లో అమ్మకాలు సాగే మందుల దుకాణాలను డైరెక్టర్ జనరల్ స్థాయిలో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే ఔషధాల చలామణిలో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలనే ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకోవాలని ఇటీవల వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఔషధ నియంత్రణశాఖను ఆదేశించారు. వీటితోపాటు ఔషధాల అక్రమ చలామణి, ఇతర అవినీతి కార్యకలాపాలకు సంబంధించి ఏర్పాటుచేసిన సిఆర్‌యు ఫిర్యాదుల వ్యవస్థను కూడా మరింత బలోపేతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు.

रजिस्ट्री सं. डी.एल.- 33004/99 REGD. No. D. L.-33004/99

भारत का राजपत्र
The Gazette of India

सी.जी.-डी.एल.-अ.-08062023-246373
CG-DL-E-08062023-246373

असाधारण
EXTRAORDINARY

भाग II—खण्ड 3—उप-खण्ड (ii)
PART II—Section 3—Sub-section (ii)

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY

सं. 2396] नई दिल्ली, बुधवार, जून 7, 2023/ज्येष्ठ 17, 1945
No. 2396] NEW DELHI, WEDNESDAY, JUNE 7, 2023/JYAISHTHA 17, 1945

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
కొత్తఢిల్లీ, 7 జూన్ 2023

ప్రకటన

యస్.ఒ. 2506 (ఇ) - జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) (ఇక పై "సదరు చట్టముగా" సూచించబడే) సెక్షన్ 3ఎ పరిచ్ఛేదములోని ఉప పరిచ్ఛేదము (1) ద్వారా ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని యస్.సి.యస్.ఆర్ నెల్లూరు జిల్లాకు చెందిన జాతీయ రహదారి నెం.67 పై (బద్వేల్ - నెల్లూరు) యొక్క నిర్మాణము (విస్తరణ/చదునైన రెండు దారులు/నాలుగు దారులు మొదలగునవి) నిర్వహణ, యాజమాన్యం, కార్యకలాపాల నిమిత్తం కి.మీ. 695.100 నుండి కి.మీ. 739.091 వరకు (నెల్లూరు) ఆంధ్రప్రదేశ్‌లోని యస్.సి.యస్.ఆర్ నెల్లూరు జిల్లాలో అవసరమని కేంద్రప్రభుత్వం సంతృప్తి చెంది అటువంటి భూమిని సేకరించుటకు తన ఉద్దేశాన్ని ప్రకటించుచున్నది.

సదరు భూమి యందు ఆసక్తి కలిగిన ఏ వ్యక్తి అయినా ఈ ప్రకటన అధికారిక రాజపత్రములో ప్రచురించబడిన 21 రోజుల లోగా సదరు చట్టములోని 3సి-పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) ద్వారా పైన చెప్పబడిన ఉద్దేశమునకు ఉపయోగించరాదను అభ్యంతరములు తెలుపవచ్చును. అటువంటి ప్రతి అభ్యంతరాలను అర్హత కలిగిన కాంపిటెంట్ అథారిటీకి అనగా ప్రత్యేక ఆర్.డి.ఒ నెల్లూరు అభ్యంతరదారు తగిన ఆధారాలను చూపుతూ వ్రాతపూర్వకముగా అందచేయవలెను. అట్టి అభ్యంతరములను వ్యక్తిగతంగా లేదా న్యాయవాద వృత్తిని అవలంబించిన వ్యక్తి ద్వారా విన్న తరువాత సదరు కాంపిటెంట్ అథారిటీ తదుపరి విచారణ అవసరమని భావించినట్లయితే అట్టి విచారణను జరిపి సదరు అభ్యంతరాలను అనుమతించుట లేక నిరాకరించుట కాని చేయవచ్చును. చట్టంలోని పరిచ్ఛేదము 3సి యొక్క ఉపపరిచ్ఛేదము (2) ప్రకారము అర్హత కలిగిన కాంపిటెంట్ అథారిటీ వెలువరించే ఆ ఉత్తర్వులే తుది ఉత్తర్వులు.

ప్రకటన క్రిందకు వచ్చే భూమి యొక్క ప్రణాళికలు మరియు దాని ఇతర వివరములు కాంపిటెంట్ అథారిటీ వారి కార్యాలయమునందు అందుబాటులో ఉన్నవి. కావున, ఆసక్తి కలిగిన వ్యక్తి లేదా వ్యక్తులు పైన పేర్కొనబడిన కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

ఆంధ్రప్రదేశ్‌లోని యస్.సి.యస్.ఆర్ నెల్లూరు జిల్లాకు చెందిన జాతీయ రహదారి నెం.67 పై (బద్వేల్ - నెల్లూరు) యొక్క నిర్మాణము (విస్తరణ/చదునైన రెండు దారులు/నాలుగు దారులు మొదలగునవి) నిర్వహణ, యాజమాన్యం, కార్యకలాపాల నిమిత్తం కి.మీ. 695.100 నుండి కి.మీ. 739.091 వరకు (నెల్లూరు) అభివృద్ధి కొరకు భూమి యొక్క భాగము నందు వచ్చు నిర్మాణముతో లేదా నిర్మాణము లేకుండా సేకరించదలచిన అదనపు భూమి యొక్క సంక్షిప్త వివరములు.

రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్			జిల్లా: ఎస్.ఆర్.ఎస్.పి నెల్లూరు		
వరుస సంఖ్య	సర్వే/ ప్లాట్ నెంబర్	భూమి వివరం	భూమి వర్గీకరణ	విస్తీర్ణ (స్థానిక యూనిట్‌లో)	విస్తీర్ణ (హెక్టారులో)
1	2	3	4	5	6
తాలూకా: పొదలకూరు					
గ్రామం: ఆర్.వై.పాలెం					
1	101	ప్రైవేట్	నంజ	0.2969994 (ఎకరం)	0.1201938
2	120	ప్రైవేట్	పుంజ	0.3080003 (ఎకరం)	0.1246459
3	125	ప్రైవేట్	పుంజ	0.11 (ఎకరం)	0.0445164
4	145	ప్రైవేట్	పుంజ	0.165 (ఎకరం)	0.0667746
5	45	ప్రైవేట్	పుంజ	1.638001 (ఎకరం)	0.6628895
6	52	ప్రైవేట్	పుంజ	1.765001 (ఎకరం)	0.7142857
7	55	ప్రైవేట్	పుంజ	0.198 (ఎకరం)	0.0801295
8	57	ప్రైవేట్	పుంజ	0.3410005 (ఎకరం)	0.1380008
గ్రామం: కనుపర్తి					
9	258	ప్రైవేట్	పుంజ	0.088 (ఎకరం)	0.0356131
10	259	గవర్నమెంటు	పోరంబోకు	1.001 (ఎకరం)	0.4050992
11	260	గవర్నమెంటు	పోరంబోకు	0.429 (ఎకరం)	0.1736139
12	264	ప్రైవేట్	పుంజ	0.0109001 (ఎకరం)	0.0044112
13	265	ప్రైవేట్	పుంజ	1.353 (ఎకరం)	0.5475516
14	266	ప్రైవేట్	పుంజ	0.8360011 (ఎకరం)	0.3383246
15	284/ఎ	ప్రైవేట్	పుంజ	0.957 (ఎకరం)	0.3872926
16	309	ప్రైవేట్	పుంజ	0.4360005 (ఎకరం)	0.1764468
17	311	ప్రైవేట్	పుంజ	0.1670001 (ఎకరం)	0.067584
18	314	ప్రైవేట్	పుంజ	4.004008 (ఎకరం)	1.620397
19	315/సి	ప్రైవేట్	పుంజ	7.116011 (ఎకరం)	2.879806
20	431	ప్రైవేట్	పుంజ	2.651012 (ఎకరం)	1.072845
గ్రామం: పొదలకూరు					
21	278	గవర్నమెంటు	పోరంబోకు	2.199 (ఎకరం)	0.8899231
22	279	ప్రైవేట్	పుంజ	2.498008 (ఎకరం)	1.010927
23	294	ప్రైవేట్	పుంజ	2.737992 (ఎకరం)	1.108053
24	319	ప్రైవేట్	పుంజ	0.3740007 (ఎకరం)	0.1513557
25	321	ప్రైవేట్	పుంజ	0.3519989 (ఎకరం)	0.1424524
26	514/సి	ప్రైవేట్	పుంజ	0.3849991 (ఎకరం)	0.1558074
27	517	ప్రైవేట్	పుంజ	0.286001 (ఎకరం)	0.1157426
28	518	ప్రైవేట్	పుంజ	0.286001 (ఎకరం)	0.1157426
29	527/ ఎ	ప్రైవేట్	పుంజ	0.4179993 (ఎకరం)	0.1691623
30	527/బి	గవర్నమెంటు	పోరంబోకు	0.3299996 (ఎకరం)	0.1335492
31	529	గవర్నమెంటు	పోరంబోకు	0.4179993 (ఎకరం)	0.1691623
32	530	గవర్నమెంటు	పోరంబోకు	0.3190012 (ఎకరం)	0.1290975
33	531	ప్రైవేట్	పుంజ	0.3080003 (ఎకరం)	0.1246459
34	541/ఎ	గవర్నమెంటు	పోరంబోకు	0.2089999 (ఎకరం)	0.0845811
35	550	ప్రైవేట్	డాటెడ్ భూమి	2.365 (ఎకరం)	0.9571024
36	569	గవర్నమెంటు	పోరంబోకు	0.1759999 (ఎకరం)	0.0712262
37	575	ప్రైవేట్	పుంజ	0.0659999 (ఎకరం)	0.0267098
38	576	ప్రైవేట్	పుంజ	1.067 (ఎకరం)	0.431809
39	577	ప్రైవేట్	పుంజ	0.1540001 (ఎకరం)	0.062323
40	580	ప్రైవేట్	పుంజ	0.22 (ఎకరం)	0.0890328
41	589/ఎ	ప్రైవేట్	పుంజ	4.345 (ఎకరం)	1.758397
42	596	ప్రైవేట్	పుంజ	0.3299996 (ఎకరం)	0.1335492
43	707	గవర్నమెంటు	డాటెడ్ పుంజ	18.539 (ఎకరం)	7.502631
44	709	ప్రైవేట్	డొంక పోరంబోకు	0.1209999 (ఎకరం)	0.048968
45	755	ప్రైవేట్	పుంజ	1.353001 (ఎకరం)	0.5475516
46	757	ప్రైవేట్	పుంజ	1.617 (ఎకరం)	0.6543909
47	796	ప్రైవేట్	పుంజ	0.7040003 (ఎకరం)	0.2849049
గ్రామం: మొగల్లు					
48	107	ప్రైవేట్	పుంజ	0.4620004 (ఎకరం)	0.1869688
గ్రామం: పర్లపల్లి					
49	101	ప్రైవేట్	పుంజ	0.3900004 (ఎకరం)	0.1578308
50	107	గవర్నమెంటు	పోరంబోకు	0.1900001 (ఎకరం)	0.076892
51	109	ప్రైవేట్	పుంజ	0.0820001 (ఎకరం)	0.033185
52	111	ప్రైవేట్	పుంజ	0.3529996 (ఎకరం)	0.1428571
53	112	ప్రైవేట్	పుంజ	0.0630001 (ఎకరం)	0.0254958
54	115	ప్రైవేట్	పుంజ	0.4620004 (ఎకరం)	0.1869688
55	116	ప్రైవేట్	పుంజ	0.071 (ఎకరం)	0.0287333
56	23	ప్రైవేట్	పుంజ	0.015 (ఎకరం)	0.0060704
57	45	గవర్నమెంటు	పోరంబోకు	0.3459993 (ఎకరం)	0.1400243
58	56	గవర్నమెంటు	పోరంబోకు	0.8669998 (ఎకరం)	0.3508701
59	83	గవర్నమెంటు	పోరంబోకు	0.003 (ఎకరం)	0.0012141
60	87	గవర్నమెంటు	పోరంబోకు	0.0050001 (ఎకరం)	0.0020235
61	95	గవర్నమెంటు	పోరంబోకు	0.1729999 (ఎకరం)	0.0700121
62	98	ప్రైవేట్	పుంజ	0.109 (ఎకరం)	0.0441117
63	99	ప్రైవేట్	పుంజ	0.3459993 (ఎకరం)	0.1400243
గ్రామం: బిరదవోలు					
64	119	ప్రైవేట్	పుంజ	2.347 (ఎకరం)	0.9498179
65	17	ప్రైవేట్	పుంజ	0.4400011 (ఎకరం)	0.1780656
66	18	ప్రైవేట్	పుంజ	3.574993 (ఎకరం)	1.446783
67	19	ప్రైవేట్	పుంజ	1.085001 (ఎకరం)	0.4390935
68	21	ప్రైవేట్	పుంజ	0.055 (ఎకరం)	0.0222582
69	22	ప్రైవేట్	పుంజ	2.014001 (ఎకరం)	0.8150546
70	25	ప్రైవేట్	పుంజ	1.254 (ఎకరం)	0.5074868
71	26	ప్రైవేట్	పుంజ	1.408001 (ఎకరం)	0.5698098
72	28	ప్రైవేట్	పుంజ	2.639992 (ఎకరం)	1.068393
73	31	ప్రైవేట్	పుంజ	0.4070009 (ఎకరం)	0.1647106
74	5	గవర్నమెంటు	పోరంబోకు	0.3629998 (ఎకరం)	0.1469041
75	504	ప్రైవేట్	పుంజ	0.0050001 (ఎకరం)	0.0020235
76	511	ప్రైవేట్	పుంజ	1.113 (ఎకరం)	0.4504249
77	513	ప్రైవేట్	పుంజ	1.150001 (ఎకరం)	0.4653986
78	514	ప్రైవేట్	పుంజ	0.0139999 (ఎకరం)	0.0056657
79	518	ప్రైవేట్	పుంజ	0.11 (ఎకరం)	0.0445164
80	527	గవర్నమెంటు	వాగు పోరంబోకు	2.220999 (ఎకరం)	0.8988264
81	528	ప్రైవేట్	డాటెడ్ భూమి (పుంజ)	2.562995 (ఎకరం)	1.037228
82	6	ప్రైవేట్	పుంజ	0.6379998 (ఎకరం)	0.2581951
తాలూకా: వెంకటాచలం					
గ్రామం: కురిచెర్లపాడు					
83	173	ప్రైవేట్ (పట్టా)	పుంజ	0.095 (ఎకరం)	0.038446
84	174	ప్రైవేట్ (పట్టా)	పుంజ	2.835 (ఎకరం)	1.147309
85	175	ప్రైవేట్ (పట్టా)	పుంజ	2.237 (ఎకరం)	0.9053015
86	176	ప్రైవేట్ (పట్టా)	పుంజ	0.278 (ఎకరం)	0.1125051
87	212	గవర్నమెంటు	అసైన్డ్ పుంజ	0.576 (ఎకరం)	0.233104
88	213	గవర్నమెంటు	అసైన్డ్ పుంజ	2.017 (ఎకరం)	0.8162687
89	23	గవర్నమెంటు	పోరంబోకు (చెరువు కట్ట)	3.278 (ఎకరం)	1.326588
90	25	గవర్నమెంటు	పోరంబోకు (చెరువు కట్ట)	1.059 (ఎకరం)	0.4285714
91	26	ప్రైవేట్ (పట్టా)	పుంజ	0.971 (ఎకరం)	0.3929583
92	27	ప్రైవేట్ (పట్టా)	పుంజ	1.314 (ఎకరం)	0.5317685
